సూర్య
www.suryaa.com
వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా
గురువారం 07 నవంబర్ 2024 : పేజీలు 8

# ఇసుక రీచ్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్




పెనగలూరు, మేజర్‌న్యూస్ పెనగ లూరు మండలం కోమంతరాజుపురం సాండ్ రీచ్ ను కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, సాండ్ రీచ్ నుంచి ఎన్ని టన్నుల ఇసుకను తరలిస్తున్నారు, ఏ విధంగా తరలిస్తున్నారు, తదితర ప్రశ్నలను ఆర్డిఓను, డిప్యూటీ తాసిల్దార్‌ను, వీఆర్వోను, అడిగి తెలుసుకున్నారు. మండలా నికి తగినంత ఇసుక అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. జిల్లాలో ఉచిత ఇసుక పాలసీ పక్కాగా అమలు అవ్వాలని, ప్రజలందరికీ ఇసుక అందుబాటులో ఉండేలా చూడాలని, ప్రజలకు ఇబ్బంది కలిగేలా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆదేశించారు. ఈ తనిఖీలో రాజంపేట ఇన్చార్జి ఆర్డిఓ లీలారాణి, పెనగలూరు మండల డిప్యూటీ తాహసిల్దార్ జ్యోతి పాల్గొన్నారు.

# ఎస్పీ హర్షవర్ధన్ రాజు బదిలీ




కడప క్రైమ్, మేజర్‌న్యూస్: కడప ఎస్పీ హర్షవర్ధన్ రాజు బదిలీ అయ్యారు. ఆ మేరకు ఆయన ప్రధాన కార్యాలయంలో రిపోర్ట్ చేయవలసిందిగా ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఉత్తర్వులు వెలువడ్డాయి. ఆయన స్థానంలో అన్నమయ్య జిల్లా ఎస్పీకి అదనపు బాధ్యతలను అప్పగిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు పోలీస్ వర్గాల సమాచారం. ఇదిలా ఉండగా వైసిపి ప్రభుత్వ హయాంలో సీఎం జగన్ సతీమణి భారతికి వర్ర రవీందర్‌రెడ్డి వ్యక్తిగత సహా యకుడిగా ఉంటూ ప్రస్తుత సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, హెూమ్ మంత్రి అనితపై సామాజిక మాధ్యమిక ప్రసారాలలో అసభ్యకర పోస్టులు పెట్టినట్లు తెలిసింది. ఈ క్రమంలో ఆంధ్ర ప్రదేశ్ లోని పలు ప్రాంతాలలో వర్ర రవీందర్ రెడ్డి పై పలు కేసులు నమోదయ్యాయి. ఈ నేపథ్యంలో మంగళ వారం రాత్రి పులివెందుల పట్టణంలో వర్ర రవీందర్ రెడ్డి ఉన్నట్లు సమాచారం అందుకున్న కడప పోలీసులు పులివెం దులకు వెళ్లారు. అక్కడ రవీందర్ రెడ్డిని అదుపులోకి తీసుకొని కడప పోలీస్‌స్టేషన్‌కు తీసు కొచ్చారు. బుధవారం వేకువ జామున రవీందర్ రెడ్డికి 41 నోటీసులు ఇచ్చారు. అనంతరం అక్కడి నుంచి రవీందర్ రెడ్డి పారిపోయినట్లు మాధ్యమిక ప్రసారాలలో వెల్లడయింది. ఈ క్రమంలో రవీందర్‌రెడ్డి పట్ల హర్షవర్ధన్ రాజు నిర్లక్ష్యం వహించారంటూ ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించింది. ఇదే సంఘటనలో అక్కడి సీఐ సస్పెన్షన్‌కు గురైనట్లు సమాచారం. రవీందర్ రెడ్డి విషయంలో నిర్లక్ష్యం వహించిన ఎస్పి హర్షవర్ధన్ రాజును బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన స్థానంలో అన్నమయ్య జిల్లా ఎస్పీకి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఆదేశాలు జారీ చేయడం సర్వత్ర చనియాంశమయ్యింది.

# టిటిడి చైర్మన్‌కి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా



మదనపల్లె,మేజర్ న్యూస్ : తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ బి.ఆర్. నాయుడుని మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా తిరుమలలో మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం టిటిడి చైర్మనుగా బి.ఆర్.నాయుడు ప్రమాణ స్వీకారోత్సవానికి స్వయంగా హాజరై శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జహా మాట్లాడుతూ ఆ కలియుగ దైవం శ్రీవారి ఆలయం చైర్మనుగా సరైన వ్యక్తిని సీఎం చంద్రబాబు నాయుడు నియమించారని, బి.ఆర్.నాయుడు ఆధ్వర్యంలో తిరుమల దేవస్థానం మరింత అభివృద్ధి సాధిస్తుందని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు షంషీర్,పెంచుపాడు స్వామి, రాటకొండ మధుబాబు,పూల మురళి తదితరులు పాల్గొన్నారు.

## అందరి సహకారంతో

# జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తాం


### నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ శ్రీధర్ చెరుకూరి



కడప కలెక్టరేట్, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారుల సమన్వయ సహకా రంతో, ప్రజల అభిమానంతో జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తామని.. వైఎస్ఆర్ జిల్లా నూతన కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌కు చేరుకున్న ఆయన కలెక్టర్ ఛాంబర్‌లో వేద పండితులు ఆశీర్వచనాలు అందించగా బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ వైఎస్ఆర్ జిల్లా ముఖ్య పాలనా అధికారిగా పదవీ బాధ్యతలు తీసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. జిల్లాలో అక్షరాస్యతను పెంచడం, పేదరిక నిర్మూలన, ఉద్యోగ కల్పన..అనే మూడు ప్రధాన అంశాలపై ప్రత్యేక దృష్టిని సారిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆశయాలు, ఆకాంక్షలకు అనుగుణంగా, ప్రజలు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారుల సహకారంతో కలెక్టర్‌గా కర్తవ్య నిబద్ధతతో ఉద్యోగ ధర్మాన్ని నెరవేరుస్తూ జిల్లాను రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా అభివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు. అందరికి అందుబాటులో ఉంటూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు సంతృప్త స్థాయిలో అందేలా కృషి చేస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ముందుగా జాయింట్ కలెక్టర్ అదితిసింగ్, ఇంచార్జి డిఆర్వో శ్రీనివాసులు, ఆర్డీవోలు కలెక్టర్‌కు మొక్కలను అందించి ఘన స్వాగతం పలికారు. అనంతరం పలువురు జిల్లా అధికారులు, కలెక్టరేట్‌లోని సెక్షన్ అధికారులు, సిబ్బంది, ప్రముఖులు, పాత్రికేయులు కలెక్టర్‌కు పుష్ప గుచ్ఛాలు, పూల మొక్కలు అందజేసి.. తమ అభినందనలు తెలియ జేశారు. కార్యక్రమంలో జాయింట్‌కలెక్టర్ అదితిసింగ్, ఇంచార్జి డిఆర్వో శ్రీనివాసులు, ఆర్డీవోలు, అన్నిశాఖల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# సారూ... శివయ్యని పట్టించుకోరూ?

### జీతాలు ఇస్తున్నారు, నైవేద్యాలు ఎక్కడ?
### ఆలయ అభివృద్ధిపై దృష్టి సారించండి
### లేపాక ప్రజల వేడుకోలు





అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ ఆ ఊరిలో పురాతన కరేశ్వర స్వామి ఆలయం ఉంది. ఆ ఆలయం దేవదాయ శాఖ పరిధిలో కూడా ఉంది. అయితే ఈ ఆలయంలో శివయ్యకు దీప దూప నైవేద్యాలు అందించేందుకు అర్చకుని కూడా ఏర్పాటు చేసి జీత బత్యాలు కూడా అందిస్తున్నారు. మరి ప్రస్తుతం అక్కడ ఆలయంలో దీప ధూప నైవేద్యాలు లేక శివయ్య నిరాదరణకు గురవుతున్నారు. ఇందుకు ప్రధాన కారణం దేవదాయ శాఖ ఏర్పాటు చేసిన అర్చకుడు విదేశాలకు వెళ్లిపోవడం, అటుపై ఈ ఆలయానికి మరొక ఏర్పాటు చేయకపోవడం పట్ల గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే నందలూరు మండలంలోని లేభాక గ్రామం. ఆ గ్రామంలో ఖరేశ్వర స్వామి దేవాలయం (శివాలయం) ఉంది. ఆ దేవాలయం ధూపదీప నైవేద్యం కింద చేరి ఉంది. ఆ దేవాలయానికి భూములు కూడా ఉన్నాయి మరియు ఈ ఖరేశ్వర స్వామి దేవాలయంలో ఒక అర్చకుడుని నియమించి ఉన్నామనీ, అర్చక స్వాముల వారు దాదాపుగా రెండు సంవత్సరములుగా గ్రామంలో లేరనీ , కువైట్ వెళ్లి ఉన్నారనీ, కావున దేవాలయంలో నిత్య దీప దూప నైవేద్యాలు జరగడం లేదనీ, కానీ అర్చకునికి జీతాలు అందుతూనే ఉన్నాయనీ, కావున సదరు మా గ్రామంలోని ఖరేశ్వర దేవాలయంలో ఒక అర్చకుడుని నియమించవలసినదిగా దేవాదయ శాఖ వారికి విజ్ఞప్తి చేస్తున్నామని లేబాక ప్రజలు తెలియ జేస్తున్నారు. మొత్తానికి నైవేద్యం లేని శివయ్య కు ఎలాగైనా ధూప దీప నైవేద్యాలతో వైభవంగా దీపారాధన చేసేందుకు లేబాక గ్రామ ప్రజలు చేస్తున్న ప్రయత్నంను అధికారులు స్పందించి వెంటనే అర్చకుని నియ మిస్తే స్వామి వారి కృప పొందవచ్చుననీ పలువురు కోరుతున్నారు.

## జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్‌గా ప్రొఫెసర్ డి.విష్ణువర్ధన్



పులివెందుల రూరల్, మేజర్‌న్యూస్: పులివెందుల జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ గా ప్రొఫెసర్ డి. విష్ణువర్ధన్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. స్థానిక జేఎన్టీయూ పులివెందుల ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ గా ప్రొఫెసర్ ఈ.అరుణ కాంతి స్థానంలో నేడు ప్రొఫెసర్ డి.విష్ణువర్ధన్ బాధ్యతలు స్వీకరించారు.ప్రొఫెసర్ ఈ.అరుణ కాంతి జేఎన్టీయూ అనంతపురం కళాశాలకు స్థానచలనం అయ్యారు. ఈ సందర్భంగా నూతన ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డి.విష్ణువర్ధన్‌కు జేఎన్టీయూ అనంతపురం వైస్ ఛాన్సులర్ ప్రొఫెసర్ హెచ్.సుదర్శన్ రావు, డైరెక్టర్ ప్రొఫెసర్ భానుమూర్తి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది నూతన ప్రిన్సిపాల్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మారెమ్మ ఆలయ పునర్ నిర్మాణానికి భూమిపూజ



కడప ఐటిఐ సర్కిల్, మేజర్‌న్యూస్ : కడప నగరంలోని 32వ డివిజన్లో బుధవారం రామభద్రప్ప వీధిలో గల పురాతన మారమ్మ దేవాలయం పునర్నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి ,టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్ప గారి శ్రీనివాసరెడ్డి, టిడిపి నాయకులు దుర్గాప్రసాద్, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఈ పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## 104 సిబ్బంది డిమాండ్లను పరిష్కరించాలి



కడప కార్పొరేషన్, మేజర్‌న్యూస్ : తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలనికోరుతూ బుధవారం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సికె .దిన్నె 104 సిబ్బంది డాక్టర్.రాఘవేంద్ర, డాక్టర్ బి.సునీతకి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ తమకి 3 నెలలుగా వేతనాలు ఇవ్వలేదు అని కుటుంబాలను పోషించటం చాక కష్టం అవుతుంది అని వాపోయారు.104 సేవలను ప్రభుత్వమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రము ద్వారా కేవలము 50 వేలు రూపాయల ఖర్చుతో నిర్వహించి ప్రజా దనము వృధాకాకుండా చూడాలని 2020 తరువాత విధుల్లో చేరిన డ్రైవర్, డి.ఈ.ఓ కు జి.ఓ 7 ద్వారా వేతనాలు ఇవ్వాలని అరబిందో యాజమాన్యం అక్రమంగా వసూలు చేసిన పి. యఫ్ తిరిగి చెల్లించాలని 74 మంది సీనియర్ డ్రైవర్లకు స్లాబ్ అమలు చెయ్యాలని డి.యస్సి ద్వారా నియమితులు అయిన సీనియర్ డ్రైవర్‌లను కాంట్రాక్టులో పెట్టాలని ఉద్యోగులకు ఇన్సూరెన్స్ చేయించాలిలని ఉద్యోగులకు యాజమాన్యం నుండి రావలసిన ఇతర బకాయిలు చెల్లించే విదంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుని ఉద్యోగులకు న్యాయం చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమం లో 104 సంఘ జిల్లా అధ్యక్షులు ఎస్.మహమ్మద్ అలీ డ్రైవర్ బాలరాజు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో సచివాలయ ఉద్యోగి మృతి



తొండూరు, మేజర్‌న్యూస్: తొండూరు సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నా కె.సుధీర్ అనారోగ్యంతో మృతి చెందారు. బంధువులు తెలిపిన వివరాల మేరకు గత రెండు రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మెరుగైన వైద్యం కోసం కడుపలో ఓ ప్రైవేట్ హాస్పిటల్ తీసుకెళ్లారు. చికిత్స పొందుతుండగా బుధవారం మృతి చెందినట్లు వారు తెలిపారు. ఆయన తొండూరు సచివాలయంలో విధులు నిర్వహించే వారు. ఈ మేరకు ఆయన మృతి పట్ల బంధువులు ఉద్యోగుల సంతాపం ప్రకటించారు.

## వేతన బకాయిలు వెంటనే విడుదల చేయాలి

### అక్రమంగా వసూలు చేసిన పిఎఫ్ తిరిగివ్వాలి

చింతకొమ్మదిన్నె,మేజర్ న్యూస్: 104 సిబ్బందికి రావాల్సిన వేతన బకాయిలు తొందరగా చెల్లించాలని డిమాండ్ చేశారు 104 జిల్లా సంఘం అధ్యక్షులు మహ్మద్ ఆలీ,బుధవారం నాడు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు చింతకొమ్మదిన్నె 104 సిబ్బందితొ కలసి డాక్టర్ %ఖ%.రాఘవేంద్ర మరియు డాక్టర్ బి సునీత కి వినతిపత్రం అందచేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకి 3 నెలలు గా వేతనాలు ఇవ్వలేదు అని కుటుంబాలను పోషించటం చాక కష్టం అవుతుందని వాపోయారు.104 సేవలను ప్రభుత్వమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రము ద్వారా కేవలము 50 వేల రూపాయల ఖర్చుతో నిర్వహించి ప్రజాదనము వృధాకాకుండా చూడాలని 2020 తరువాత విధుల్లో చేరిన డ్రైవర్ మరియు డి.ఈ.ఓకు జి.ఓ 7 ద్వారా వేతనాలు ఇవ్వాలని అరబిందో యాజమాన్యం అక్రమంగా వసూలు చేసిన పి. యఫ్ తిరిగి చెల్లించాలి అని 74 మంది సీనియర్ డ్రైవర్లకు స్లాబ్ అమలు చెయ్యాలి అని డి.యస్సి ద్వారా నియమితులు అయిన సీనియర్ డ్రైవర్ లను కాంట్రాక్టులో పెట్టాలి అని ఉద్యోగులకు ఇన్సూరెన్స్ చేయించాలని, ఉద్యోగులకు యాజమాన్యం నుండి రావలసిన ఇతర బకాయిలు చెల్లించే విదంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుని ఉద్యోగులకు న్యాయం చెయ్యాలి అని తెలిపారు.ఈ కార్యక్రమం లో 104 సిబ్బంది,డ్రైవర్ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలి పనిలో కాదు

### సచివాలయ మహిళా పోలీసులు సౌజన్య, లీలావతి




ఖాజీపేట, మేజర్ న్యూస్ : ఖాజీపేట మండలంలో సచివాలయ మహిళా పోలీసులు సౌజన్య మరియు లీలావతిల ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ ,మహిళ స్త్రీ శిశు సంక్షేమ శాఖ వారి ఆదేశాలమేరకు మేరకు బాల కార్మికుల నిర్మూలన కోసం వీధి బాలల కోసం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. అనంతరం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల యందు బాలకార్మిక వ్యవస్థ పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయ మహిళా పోలీసు లీలావతి విద్యార్థులకు భారత చట్టాలపైన ప్రత్యేకించి ఫోక్సో చట్టం గురించి అవగాహన కల్పించారు. ఖాజీపేట సచివాలయం 2 మహిళా పోలీసు సౌజన్య మాట్లాడుతూ బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలి పనిలో కాదు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి వృద్ధిలోకి రావాలని ఆకాంక్షిస్తూ విద్యార్థుల యొక్క హక్కుల పట్ల అవగాహన కల్పించారు. జిల్లా బాలల పరిరక్షణ విభాగ సోషల్ వర్కర్ వై. విజయకుమారి పిల్లలకు బాల్య వివాహాల వల్ల కలిగే పరిణామాల గురించి, చైల్డ్ హెల్ప్ లైన్ 1089 గురించి, స్మార్ట్ ఫోన్ వాడుక గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల విద్యార్థుల, ఉపాధ్యాయులు మహిళా పోలీస్ వారు అంగన్వాడి వర్కర్ పాల్గొన్నారు.

## శిల్పారామం - ఉలిమెల్ల లేక్ సందర్శించిన నూతన సీఈఓ స్వామి నాయుడు



పులివెందుల రూరల్, మేజర్‌న్యూస్ : పులివెందుల శిల్పారామం, ఉలిమెల్లలేక్‌ని రాష్ట్ర శిల్పారామం నూతన సీఈఓ వి. స్వామి నాయుడు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పులివెందుల శిల్పారామం కార్యాలయంలో ఏఓ సుధాకర్, కార్యాలయ సిబ్బంది, ఫీల్డ్ సిబ్బందితో పలు అంశాలపై మాట్లాడారు. శిల్పారామం, ఉలిమెల్ల లేక్ అభివృద్ధికి అవసరమైన అనుమతుల కోసం వెంటనే నివేదిక ఇవ్వాలని తెలిపారు. బోటింగ్ పాండ్ లో బోటు షికారు చేసే వారు లైఫ్ జాకెట్లు దరించేలా చూడాలన్నారు. శిల్పారామం, ఉలిమెల్ల లేక్ లో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూసించారు.రాష్ట్రంలో అన్ని శిల్పారామంలో కూడా ఇవే నిబంధనలు వర్తింపచేస్తున్నటు తెలిపారు.ఈ కార్యక్రమంలో శిల్పారామం ఏఓ సుధాకర్, ఏఈ వెంకట సుబ్బయ్య, ఫీల్డ్ సూపర్వైజర్లు ఇస్మాయిల్, సుబ్బారావు, వరప్రసాద్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## పొలం పిలుస్తుంది



పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ : పెండ్లిమర్రి మండలంలోని మెయిళ్లకాల్వ, యస్,రామాపురం గ్రామాల్లో పొలంపిలుస్తుంది కార్యక్రమము మండల వ్యవసాయాధికారి జి.పి. ఓబులేష్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మినుము పంటలను సాగుచేసుకునే రైతులకు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగినది. అలాగే పియం కిసాన్ ఈ కె వైసీ కానీ రైతులు ఈ కె వైసీ చేయించుకోవాలని తెలిపారు. బ్యాంక్ ఖాతాకు, ఆధార్ నెంబర్‌కు ఎన్‌పిసిఐ లింక్ చేయించుకోవాలని తెలిపారు. పెండ్లిమర్రి మండలంలోమొత్తం 14 మంది ఈ కె వైసీపెండింగ్ రైతులు కలరు, వారు సంబంధిత రైతు సేవ కేంద్రం సిబ్బందిని, త్వరగా చేయాలనీ ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామా వ్యవసాయ సహాయకుడు సుదీర్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

## ఆహార కల్తీపై సర్టిఫికెట్ కోర్సు ముగింపు కార్యక్రమం



పులివెందుల, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల పులివెందులలోని కెమిస్ట్రీ మరియు ఫిజిక్స్ డిపార్ట్మెంట్స్ ఆధ్వర్యంలో కల్తీ ఆహారంపై సర్టిఫికెట్ కోర్సు నిర్వహిం చడం జరిగినది. ఈ కార్యక్రమాలలో భాగంగా ఆహార కల్తీ నిరోధక చట్టాల గురించి ఎ. విశ్వనాథరెడ్డి (విశ్రాంత డి.ఎఫ్.సి) విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ వేలడిక్టరీ కార్యక్రమంలో కె. రఘు రామి రెడ్డి, పూర్వ జి.ఎం(కల్లూరి డయాబెటిక్ ఒబేసిటీ సొసైటీ)నాగార్జున ఫర్టిలైజర్స్, కడప వారు పాల్గొని మిల్లెట్స్ ప్రయోజనాలను, కల్తీ ఆహారంలో ఎలా జరుగుతున్నది, కల్తీ లేని ఆరోగ్యాన్నిచ్చే ఆహారాన్ని ఎలా తీసుకోవాలి అని వివరించారు. అనంతరం సర్టిఫికెట్ కోర్స్ చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ బి. శ్రీనివాసులు, కోర్స్ కో ఆర్డినేటర్స్ ఎల్.సుధీర, డా.సి. బాలనారాయణ, డాక్టర్ .యు. శ్రీనిత ఇతర అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# తల్లిబిడ్డల ఆత్మహత్య కేసులో న్యాయం జరగలేదు

## ఎస్పీ పట్టించుకోలేదని బంధువుల ఆవేదన




రాయచోటి ప్రతినిధి మేజర్ న్యూస్ : రాయచోటి పట్టణం కొత్తపేటలో గత ఆగస్టు నెలలో ఇద్దరు పిల్లలతో కలిసి గ్యాస్ లీక్ చేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన రమాదేవి(34) కేసును రాయచోటి పోలీసులు న్యాయం చేయలేదని ఆమె సోదరుడు నారాయణ, వెన్నెల బంధువులు శాంతమ్మ సరోజమ్మ లక్ష్మీదేవిలు ఆరోపించారు. మూడో సారి జిల్లా ఎస్పీని కలిసిన అనంతరం రాయచోటి అంబేద్కర్ సర్కిల్ వద్ద విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తన భర్తతో మృతురాలు రమాదేవికి వివాహేతర సంబంధం ఉందని మనసులో పెట్టుకున్న సచివాలయ ఉద్యోగి జ్యోతి నిత్యము మృతురాలిపై ఏదో ఒక రూపంలో వేధిస్తూనే ఉందని వారు తెలిపారు. మృతురాలు రమాదేవి భర్త రాజా జ్యోతితో సన్నిహితంగా ఉంటారని వాళ్ళిద్దరూ కూడా నిత్యము ఫోన్లలో మాట్లాడు కుంటూ మృతురాలని నరకం చూపించే వారిని వారు ఆరో పించారు. ఈ పరిస్థితులలో గత ఆగస్టు 17వ తేదీన రాత్రి పదిన్నర గంటలకు సచివాలయ ఉద్యోగి జ్యోతి మృతురాలు ఇంటి వద్దకు వెళ్లి ఇంటి బయటకు వచ్చి నాచేతిలో చస్తావా? ఇంట్లోనే చస్తావా? అంటూ బజారులో జ్యోతి కేకలు వేయడం వలన బూతులు తిట్టడం వలన అవమానానికి గురైన మృతురాలు రమాదేవి పిల్లలతో సహా ఆత్మ హత్యకు పాల్పడిందని వారు అన్నారు. సచివాలయ ఉద్యోగి జ్యోతి ఆ రోజు బజారులో తిట్టకుండా ఉండింటే రమాదేవి చనిపోయే అవకాశం లేదని కానీ పోలీసులు మాత్రం ప్రలోభాలకు లొంగి జ్యోతిని బాధ్యులుగా చేయకుండా కువైట్‌లో ఉన్న రమాదేవి భర్తపై మాత్రమే కేసు పెట్టి చేతులు దులుపుకుంటున్నారని వారు ఎస్పీకి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొ న్నారు. ఆత్మ హత్య చేసుకోవడానికి ప్రధాన కారణమైన సచివాలయ ఉద్యోగి జ్యోతినిపై కేసు పెట్టి అరెస్టు చేయడంతో పాటు కువైట్‌లో ఉన్న రమాదేవి భర్తను తక్షణ రప్పించి శిక్షించాలని డిమాండ్ చేశారు.

### బాధితుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న జిల్లా ఎస్పీ

#### రాష్ట్ర హక్కులనేత ఈశ్వర్ ఆరోపణ

రాయచోటి పట్టణం కొత్తపేటలో రమాదేవి తన ఇద్దరు పిల్లలతో సహా ఆత్మహత్యకు పాల్పడటానికి కారణం సచివాలయ ఉద్యో గి జ్యోతి అని బంధువులు మొత్తుకుంటున్నప్పటికీ ఏమాత్రం పట్టించు కోకుండా సిఐ దగ్గరికి వెళ్ళండి అని చేతులు దులుపుకోవడం సరైన పద్ధతి కాదని ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ రాష్ట్ర సహాయ కార్యదర్శి న్యాయవాది ఈశ్వర్ ఆరోపించారు. జ్యోతి వేధించినట్టుగా మృతురాలి ఇంటిపై దౌర్జన్యానికి వచ్చినట్టుగా సీసీ కెమెరాల్లో రికార్డ్ అయినప్పటికీ ఉన్నత స్థాయిలో ఉన్న ఎస్పీ సమగ్ర విచారణ చేయ కుండా నిర్లక్ష్యం చేయడం బాధితులకు అన్యాయం చేయడమే అన్నారు

# టిడిపి సభ్యత్వ నమోదుతో కార్యకర్తలకు భరోసా



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : టిడిపి సభ్యత్వ నమోదుతో కార్యకర్తలకు భరోసా లభిస్తుందని 35వ వార్డు టిడిపి ఇంఛార్జ్ కురముట్ల నాగరాజు స్పష్టం చేశారు.బుధవారం కాట్లాటపల్లి రోడ్డు,ఆంజనేయ స్వామి ఆలయం వద్ద టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమా నికి టిడిపి సీనియర్ నాయకులు రామిశెట్టి నీలకంఠ,మోడెం సిద్ధప్ప,రామిశెట్టి కృష్ణ (కమాలమర్రి,ఉప్పు రామచంద్రలు హాజరయ్యారు.ఈ సందర్భంగా కురముట్ల నాగరాజు మాట్లాడుతూ ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆదేశాల మేరకు వార్డులో విస్తృతంగా సభ్యత్వ నమోదు చేపట్టామన్నారు.మా వార్డుకు 2 వేల సభ్యత్వాలు లక్ష్యంగా నిర్దేశించారని,ఇప్పటికే 1500 సభ్యత్వాలు పూర్తిచేశామని,లక్ష్యానికి మించి సభ్యత్వాలను నమోదు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు.రూ.100 చెల్లించి సభ్యత్వాన్ని తీసుకున్న ప్రతి ఒకరికి రూ.5 లక్షల వరకు ప్రమాద బీమా వర్తిస్తుందని తెలిపారు.సభ్యత్వ నమోదులో మదనపల్లిని అగ్రస్థానంలో నిలిపి ఎమ్మెల్యే జహాకి రాష్ట్రస్థాయిలో ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చేందుకు అందరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు రాజేంద్ర, కె.దీపక్ కుమార్, తేజ, రాటకొండ శ్రీనివాసులు నాయుడు,మారుతీ నగర్, రాజానగర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించుకుంటే నిరాహార దీక్ష

## వైసీపీ నాయకులు తల్లెం భరత్ కుమార్ రెడ్డి



ఓబులవారిపల్లి, మేజర్ న్యూస్ ఓబులవారిపల్లి ఎంపీడీవో కార్యాలయంలో తాహాసిల్దార్ శ్రీధర్, సిపిఓ సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మంగంపేట గ్రామస్తులు తో సమీక్ష సమావేశం కార్యక్రమంలో భాగంగా గ్రామ సమస్యలపై చర్చలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి యువ నాయకులు మాజీ డిపిఆర్సి బోర్డు మెంబర్ తల్లెం భరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మంగంపేట గ్రామాల్లోని కాపుపల్లి హరిజనవాడ అరుంధతి వాడ గ్రామాల ప్రజలకు పూర్తిస్థాయిలో నష్టపరిహారం అందలేదని చనిపోయిన వారి నష్టపరిహారం అర్హులైన వారి కుటుంబ సభ్యులకి తక్షణమే అందజేయా లని కోరారు. పునరావాస గ్రామాల ప్రజలకు 2013 షెడ్యూల్ 3 ప్రకారం ఆర్గనైటెడ్ బిల్డింగ్స్ సచివాలయం స్కూల్ హాస్పిటల్ కమ్యూనిటీ హాల్ హెల్త్ సెంటర్ ఫర్ షెల్టర్ పార్క్ షాపింగ్ మహల్ కాంప్లెక్స్ అండర్ డ్రైనేజ్ పోస్ట్ ఆఫీస్ రేషన్ బిల్డింగ్ శ్రీ శక్తి భవనం క్రీడామైదానం జీవో నెంబర్ 160 ప్రకారం పశువుల మేత బీడుభూమి తక్షణమే ఏర్పాటు చేయాలని సభాధ్యక్షులును కోరారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు 227 మందికి పెన్షన్ ఏపీఎండిసి ద్వారా వృద్ధులకు వితంతువులకు పెన్షన్లు అందించే వారని సిపిఓ సుదర్శన్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత పెన్షన్ల తొలగించి 90 మందికి మాత్రమే పెన్షన్ అందజేయడం దురదృష్టకరం అన్నారు. ఏమాత్రం ప్రజల పట్ల ప్రజాధనం సంరక్షణ పట్ల చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వ ఏపీఎండిసి లో జరుగుతున్న దోపిడీపై సమగ్ర విచారణ జరిపి చర్యలు చేపట్టి ఏపీఎండిసి ప్రజాధనాన్ని దుర్వినియోగం కాకుండా కాపాడేందుకు చర్యలు చేపట్టాలి అని డిమాండ్ చేశారు. లేని పక్షంలో మంగంపేట పునరావాస పంచాయతీ గ్రామాలైన కాపుపల్లి హరిజనవాడ అరుంధతివాడ గ్రామాలకు అన్యాయం జరుగుతూ ఉంటే చూస్తూ ఊరుకునేది లేదని గ్రామస్తులకు న్యాయం జరిగే విధంగా 16 రోజుల్లోపు చర్యలు చేపట్టుకుంటే నిరాహార దీక్షలు చేపడుతామని ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి మాజీ రైల్వే డిఆర్పి నెంబర్ తల్లెం భరత్ కుమార్ రెడ్డి సిపిఓ సుదర్శన్ రెడ్డిని అధికారులను హెచ్చరించారు ఈ కార్యక్రమంలో కవులూరు రమణారెడ్డి దేవా మంగంపేట గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# జిల్లా విద్యాశాఖ అధికారిని కలిసిన పోలి శివకుమార్



రాజంపేట, మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకొని విద్యా వ్యవస్థలో ప్రభుత్వ నిబంధనల మేర వ్యవహ రించేలా చర్యలు చేపట్టాలని జిల్లా విద్యాశాఖ అధికారిని టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు పోలి శివకుమార్ కోరారు. బుధవారం విద్యాశాఖ అధికారిని వారి కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిసి విద్యార్థుల సమస్యలపై కార్పొరేట్ విద్యాసంస్థలు వ్యవహరిస్తున్న తీరుపై పలు విషయాలను ఆయన దృష్టికి తీసుకెళ్లినట్లు పోలి శివకుమార్ తెలియజేశారు.

# చమర్తి ఆధ్వర్యంలో టిడిపి సభ్యత్వ నమోదు



వీరబల్లి, మేజర్ న్యూస్ బుధవారం వీరబల్లి మండలంలో రాజంపేట టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు ఆధ్వర్యంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వీరబల్లి మండల టిడిపి అధ్యక్షుడు భానుగోపాలరాజు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా వీరబల్లి మండల అధ్యక్షుడు భానుగోపాల్ రాజు మాట్లాడుతూ ప్రతి కార్యకర్త టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసి వీరబల్లి మండలంలోని అత్యధికంగా సభ్యత్వ నమోదు చేయాలని ప్రతి ఒక్కరిని కోరడం జరిగినది.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సురేంద్రారెడ్డి. ప్రతాప్‌రెడ్డి. మహిళా అధ్యక్షురాలు నాగసుబ్బమ్మ. గ్రామకమిటీ భాస్కర్‌రాజు. శివకుమార్ నాయుడు. రాజరాజు. మాజీ సర్పంచ్ మల్లికార్జున. సీతారామరాజు. సిద్దిరాజు. రవిరాజు. లక్ష్మిరెడ్డి. రెడ్డయ్యరాజు. సాయిరాంరాజు. రమణ. వినయ్. శివ. రామ కృష్ణంరాజు. నరసింహులు పాల్గొనడం జరిగినది.

# విశ్వం డేటా అనలిటిక్స్ విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రదానం




కురబలకోట, మేజర్ న్యూస్ : అంగళ్లు సమీపంలోని విశ్వం ఇంజ నీరింగ్ కళాశాలలో ఇన్ఫోసిస్ ఫౌండేషన్ భాగస్వామ్యంతో ఐసీటీ అకాడమీ ఆధ్వర్యంలో డేటా అనలిటిక్స్ కోర్సు విజయవంతంగా పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికేట్‌ను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఇన్ఫోసిస్ ఫౌండేషన్ ఐసీటీ అకాడమీ మద్ధతుతో, డేటా అనలిటిక్స్ కోర్సు ద్వారా విద్యా ర్థులు పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా సాంకేతిక నైపుణ్యాలను అభ్యసించారు.ఈ కోర్సులో మొత్తం 60 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ప్రాక్టికల్ స్కిల్స్‌తో భవిష్యత్తులో మెరుగైన ఉద్యోగ అవకాశాలను పొందడా నికి దోహదం చేస్తుందని, ఈ శిక్షణ ద్వారా విద్యార్థులు డేటా అనలిటిక్స్ వంటి అత్యవసర రంగంలో ప్రావీణ్యం సాధించడం గర్వంగా ఉందన్నారు.విద్యార్థుల భవిష్యత్తు అభివృద్ధికి ఇలాంటి నైపుణ్యాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఇన్ఫోసిస్ ఫౌండేషన్ ఐసీటీ అకాడమీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్య క్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి, సిఎస్సి హెచ్ఓడి డాక్టర్ డి.వసంత్ సెల్వకుమార్, ప్లేసెమెంట్ ఆఫీసర్ కేదార్‌గౌరవ్ పాల్గొన్నారు.

# అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి



రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ (రూరల్) రైల్వేకోడూరు మండలంలోని రెడ్డివారిపల్లె చెరువు కట్ట సమీపంలో మంగళవారం రాత్రి అనుమానస్పద స్థితిలో యువకుడు మృతి చెందినట్లు పోలీసులు గుర్తించారు. అయితే మృతుడు రైల్వేకోడూరు నియోజకవర్గంలోని వైకోట ప్రాంతానికి చెందిన యువతిని పెళ్లి చేసుకున్న సందర్భంలో కొన్ని కారణాలవల్ల భార్యాభర్తలు విడిపోయారని అనంతపురం నుండి మంగళవారం రాత్రి రైల్వేకోడూరుకు వచ్చి హత్య గావించ బడ్డారని పోలీసులు తెలిపారు. అయితే జరిగిన సంఘటనను దృష్టిలో ఉంచుకొని హత్యకు గల కారణాలపై పోలీసులు పలు కోణాలలో దర్యాప్తు చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ ఇటీవల కాలంలో రెడ్డివారిపల్లె పంచాయతీ పరిధిలో పేకాట గంజాయి తదితర అసాంఘిక కార్యక్రమాలు విపరీతంగా జరుగుతున్న నేపథ్యంలో ఈ ప్రాంతంపై పోలీసులు గట్టి నిఘా ఉంచి, పూర్తిస్థాయిలో నిఘా ఉంచితే ఈ ప్రాంతంలో జరుగుతున్న అసాంఘిక కార్యక్రమాలపై దృష్టి ఉంచాలని రైల్వే కోడూరు ప్రజలు కోరుతున్నారు. అదే కోణంలో మృతుడి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై నవీన్ తెలిపారు.

# నందలూరు ఉరుసుకు రాజుకు ఆహ్వానం



నందలూరు మేజర్ న్యూస్: నందలూరు మండలంలో కులమతాలకు అతీతంగా నిర్వహించే శ్రీశ్రీశ్రీ మక్దూం బాబా ఊరుసు మహెూత్సవంలో పాల్గొనలని నందలూరు చిన్న పీఠాధిపతి సయ్యద్ హైదర్ హుసేని అన్నమయ్య జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జగ న్మోహన్ రాజుని కోరారు. బుధవారం రాజంపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జగన్మోహన్ రాజును ఈనెల 10 తేదీ గంధము. 11వ తేదీ ఉరుసు నిర్వహించడం జరుగుతుందని నందలూరు చిన్న పీఠాధిపతి సయ్యద్ హైదర్‌హుస్సేన్ తెలిపారు. కార్య క్రమంలో మాజీ రోడ్డు రవాణా శాఖ రాష్ట్ర సభ్యుడు గుల్జార్ భాష, టీఎన్ ఎస్ఎఫ్ నాయకుడు వేణు, నందలూరు ఉర్దూ పాఠశాల కమిటీ చైర్మన్ హాజీ సయ్యద్ భాష, టిడిపి నాయకులు షేక్ మౌలా పాల్గొన్నారు.

# సొంత నిధులతో అంగన్వాడి భవనానికి కొత్త హంగులు



సిద్ధవటం మేజర్‌న్యూస్ సిద్ధవటం మండలం జంగాలపల్లి గ్రామ పంచాయతీ కమ్మ పాలెం గ్రామంలో ఉన్న అంగన్వాడీ భవనానికి తెలుగుదేశం పార్టీ మండల క్లస్టర్ ఇంచార్జ్ దశరథ నాయుడు 15 వేల రూపాయలుతన సొంత నిధులతో మరమ్మత్తులు చేశారు 2010 సంవత్సరంలో ప్రారంభించిన అంగన్వాడి కేంద్రం ఎలాంటి అభివృద్ధి నోచుకోలేదు మండల క్లస్టర్ ఇంచార్జ్ తల్లిదండ్రులు కీర్తిశేషులు దారపునేని, చెన్నయ్యనాయుడు, ధర్మపత్ని తిరుపతమ్మ జ్ఞాపకార్థం అంగన్వాడీ కేంద్రభవనం చుట్టూ నూతనంగా పెయిం టింగ్ పనులుపిల్లలకు సంబంధించి నీలచిత్రాలు సొంత నిధులతో సమకూర్చారు ఈ సందర్భంగా మండల క్లస్టర్ ఇంచార్జ్ దశరథ నాయుడు మాట్లాడుతూ అంగన్వాడి పిల్లల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని మా తల్లిదండ్రుల జ్ఞాపకార్థం సొంత నిధులతో అభివృద్ధి కార్యక్రమం చేశామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ స్ఫూర్తితో ముందు కెళ్తున్నామని అంగన్వాడి సిబ్బంది మమ్మల్ని ఘనంగా సత్కరించడం సంతోష కరమని పిల్లలకు మంచి పౌష్టికాహారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో మండల క్లస్టర్ ఇంచార్జ్ దశరథ నాయుడు కుటుంబ సభ్యులు పిల్లల తల్లిదండ్రులు అంగన్వాడిటీచర్ తిరుపతమ్మ ఆయాగోపాలమ్మ పాల్గొన్నారు

# విలేకరిపై దాడిపై పోలీసులకు ఫిర్యాదు



రామసముద్రం మేజర్ న్యూస్ : కురిజల గ్రామంలో ఆలయ భూమి అన్యాక్రాంతం అయినట్లు ఎండోమెంట్ అధికారులకు వచ్చిన ఫిర్యాదు మేరకు మంగళవారం మదనపల్లె డివిజన్ దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ శశి కుమార్ ఇఓ పి.రమణ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం మధ్యాహ్నం 3 బహిరంగ వేలంపాట నిర్వహించనున్నట్లు పత్రికా విలేకరులకు సమాచారం అందించారు. బహిరంగ వేలంపాట కవర్ చేయడానికి వెళ్లిన ఎ.ఎం న్యూస్ విలేకరి జస్వంత్‌పై దాడిచేసి గాయపరచి చారవాణి లాక్కొని నానా దుర్భాశలాడి బెదిరింపులకు గురిచేశాడని అతని నుండి తనకు ప్రాణహాని ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు.

# విద్యార్థులలో దేశభక్తి పెంపొందించడమే ఎన్ఎస్ఎస్ లక్ష్యం



రామాపురం మేజర్ న్యూస్: విద్యార్థులలో దేశభక్తిని సేవా భావాన్ని కలిగించడమే ఎన్ఎస్ఎస్ ముఖ్య లక్ష్యమని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ చిన్న రెడ్డప్ప అన్నారు మండలంలోని ఆదర్శ పాఠశాల కాలేజ్ లో బుధవారం ఉపాధ్యాయురాలు అఫ్రోజ్ బేగం ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్ విద్యార్థులు పాఠశాల ఆట స్థలాన్ని శుభ్రపరిచి వారు ఆడే క్రీడలకు సంబంధించి కోర్టులు తయారు చేసుకోవడం అభినందించగల పరిణామన్నారు పాఠశాల ఆటస్థలం లాగే తమ సొంత గ్రామాలలో పరిసర ప్రాంతాల పరిశుభ్రత చేపట్టాలని వాలంటరీ విద్యార్థులకు పిలుపునిచ్చారు పాఠశాలలో కళాశాలలోనూ ఎన్ఎస్-ఎస్ స్కీంను ఏర్పాటు చేయడం విద్యార్థులలో తాము ఉన్న ప్రదేశం పట్ల దేశం పట్ల సేవా భావం కలిగించడమే ఎన్ఎస్ఎస్ లక్ష్యం అన్నారు.

# టిడిపి సభ్యత్వ నమోదుతో అనేక ప్రయోజనాలు



మదనపల్లె టౌన్, మేజర్‌న్యూస్ : తెలుగుదేశం పార్టీ నాయకులు సమన్వయంతో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో నిర్దేశించిన లక్ష్యాన్ని అధిగమిస్తామని టిడిపి నాయకులు ప్రకటించారు. బుధవారం స్థానిక నీరుగట్టువారిపల్లి, 33వ వార్డు పరిధిలో మాయాబజార్ వద్ద తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిడిపి బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మోడెం సిద్దప్ప, వాణిజ్య విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ నీలకంఠ,పార్టీ సీనియర్ నాయకులు రామిశెట్టి కృష్ణ (కమలామర్రి), రామచంద్రయ్య మాజీ కౌన్సిలర్ కప్పల వెంకటరమణ,రెడ్డి కేశవ, రెడ్డి, వైష్ణవ్, మల్లికార్జున నాయడులు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలు తిరిగి సభ్యత్వాన్ని పున రుద్ధరించు కోవడంతో పాటు అధినేత ఆశయాలను గుర్తించి మరింత మంది కొత్తగా సభ్యత్వాన్ని స్వీకరించడం జరుగుతోందని పేర్కొన్నారు. సభ్యత్వ నమోదులో లక్ష్యాలను అధిగ మిస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జయప్రదం చేయటంలో కార్యకర్తలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# బత్యాలని ఆహ్వానిస్తున్న శ్రీ భుజంగేశ్వర స్వామి ఆలయ కమిటీసభ్యులు



రైల్వేకోడూరు, మేజర్‌న్యూస్ కార్తీక మాసం ప్రారంభమైన సందర్భంగా రైల్వేకోడూరు పట్టణంలోని శ్రీ భుజంగేశ్వర స్వామి దేవస్థానం ఆలయ కమిటీ సభ్యులు మరియు వేద పండితులు మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయుడుని ఈరోజు ఆయన నివాసం నందు మర్యాదపూర్వకంగా కలిసి స్వామివారి దుశ్యాలువ పూలమాల వేసి స్వామివారి చిత్రపటాన్ని అందజేసి కార్తిక మాసఉత్సవాలకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, వేద పండితులు ఇంకా పలువురు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అద్దేపల్లి ప్రకాష్ రాజుకి నివాళులు అర్పించిన చమర్తి



రాజంపేట రూరల్, మేజర్‌న్యూస్ రాజంపేట మండలం, తాళ్లపాక నందు పర్యటిస్తూ అనారోగ్యంతో మృతి చెందిన అద్దేపల్లి ప్రకాష్ రాజు పార్థివ దేహాన్ని వారి స్వగృహం నందు సందర్శించి తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్‌మోహన్‌రాజు నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి నీ తెలియజేశారు. ఈకార్యక్రమంలో పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలానికి సహకరించండి

## కార్మిక శాఖ అధికారి మధుబాబు




కలికిరి మేజర్‌న్యూస్ : బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనానికి ప్రజలు సహకరించాలని జిల్లా కార్మిక శాఖ అధికారి మధుబాబు పిలుపు నిచ్చారు. కలికిరిలో బుధవారం బాల కార్మికుల వ్యవస్థ నిర్మూలన గురించి అవగాహన కార్య క్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా కలికిరి మండలంలోని వివిధ దుకాణాలు హెూటల్లు మెకానిక్ షాపులు, కార్ గ్యారేజీలు, తనిఖీ చేయడం జరిగింది, ఈ కార్యక్రమం ద్వారా దుకాణ యజమానులకు వర్క్ షాప్ ఓనర్లకు హెూటల్ యజమానులకు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన గురించి బాల కార్మికులను పనిలో పెట్టుకోవడం ద్వారా కలిగే పరి ణామాల గురించి వివరించడం జరిగింది. చదువుకునే పిల్లలను 14 సంవత్సరాలు లోపల వయస్సు గల పిల్లలను పనిలో ఉంచుకోరాదని అందరికీ సూచనలు చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలని సంపాదన కోసం బడికి పంపకుండా పనిలో ఉంచితే చట్టరీత్యా శిక్షార్హులు అవుతారని ఆయన అన్నారు. కార్యక్రమంలో స్థానిక ఐసిడిఎస్ అంగన్వాడి టీచర్స్ వర్కర్లు డీసీపియూ సోషల్ వర్కర్ డి.లావణ్య, మహిళా పోలీస్ వజ్రావతి, పోలీసు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# అధికారుల ఆదేశాలు బేఖాతర్

## ఆక్రమించుకోవడమే తమ హక్కు

## ఎవరేం చెప్పినా వినేది లేదు ...రెచ్చిపోతున్న భూ ఆక్రమణదారులు



రైల్వేకోడూరు, మేజర్ న్యూస్ నియోజకవర్గంలోని అనంతరాజుపేట పంచాయితీ నారాయణరాజుపోడు గ్రామం పరిధిలోని సర్వే నెంబర్ 1762 లో జోరుగా భూ ఆక్రమణలు కొనసాగుతున్నాయి. సెలవు దినం కనబడితే వస్తే చాలు జెసిపి పెట్టి దాదాపుగా రెండు ఎకరాలు భూమిని సదును చేసినట్లుగా గ్రామ స్తులు కొంతమంది ఎమ్మార్వో ఆఫీస్‌లో ఫిర్యాదు చేశారు. గతంలోనే దీనిపైన తగు చర్యలు తీసుకోవాలని ఆర్డీవో, ఎమ్మార్వో రైల్వే కోడూరు ఆర్ఐ నీ పంపించడంతో ఆక్రమనదారులకి వార్నింగ్ ఇచ్చి రావడం కూడా జరిగి నది. అయినా అధికారుల మాటలు డోంట్‌కేర్ అంటూ లెక్కచేయకుండా మసటి రోజు రాత్రి బోరు కూడా వేయడం, మరలా ఆర్ఐ, వీఆర్వో వెళ్లి చెప్పిన వినకుండా ఉండడం చూస్తుంటే కబ్జాదారుల బరి తెగింపు ఎలా ఉందో ఇట్టే అర్థమవుతుంది. కబ్జా చేస్తున్నది వైసిపి సానుభూతిపరులని టిడిపి సానుభూతి పరులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ భూమి కనిపిస్తే చాలు కబ్జా చేసేస్తూ అధికారులు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోని వారిని కఠినంగా శిక్షిం చాలని, వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి ప్రభుత్వ భూములు కాపాడా లని, అర్హులైన వారికి భూ పంపిణీ చేయాలని స్థానికులు కోరుతున్నారు

# బద్వేల్ ట్రాఫిక్ సమస్యను పరిష్కరించే అధికారులు లేరా..!





బద్వేల్, మేజర్‌న్యూస్ : బద్వేల్ పట్టణంలో ట్రాఫిక్ పద్మ వ్యూహాన్ని పరిష్కరించే అధికారులు లేరా అని పుర ప్రజలు వాహన దారులు ప్రశ్నిస్తున్నారు. బద్వేల్ పట్టణంలో గత నెలల నుంచి ట్రాఫిక్ సిగ్నల్ పనిచేయగా మొరాయించడంతో నాలుగు రోడ్ల కూడలిలో ట్రాఫిక్ ట్రాఫిక్ సమస్య అధికమై వాహనదారులు రోడ్డుపై ప్రయాణించే పాదాచారులు ఇబ్బందులకు గురవుతుంటే సంబంధిత అధికారులు పట్టీ పట్టనట్లు వివరించడం దారుణమని పలువురు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. బ్రహ్మంగారు ఎప్పుడో కాలజ్ఞానంలో బద్వేల్ బస్తీఅవుతుందని ఆయన దివ్య దృష్టితో ఏమనిచెప్పారుగాని. బద్వేల్ పట్టణం విస్తరించడంతో భారీగా మోటార్ వాహనాలు అధికమయ్యాయి. దీనికి తోడు నాలుగు రోడ్ల కూడలి తక్కువ విస్తీర్ణం ఉండడంతో పాటు వ్యాపార దుకాణాలు సమీపంలో ఉండడం వల్ల కొనుగోలు కోసం వచ్చిన వినియోగదారులు వారి వాహనాలు ఇష్టానుసారంగా రోడ్డుకు సమీపంలో పార్కింగ్ చేయడం పట్ల దీనికి తోడు కూడలిలో పనిచేస్తున్న సిగ్నల్ లైట్లు పనిచేయకపోవడంతో పట్టణంలో ట్రాఫిక్ గందరగోళంగా ఏర్పడిందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బ్రహ్మంగారు ఏమని చెప్పారో గాని ప్రక జిల్లా అయిన పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో కృష్ణపట్నం పోర్టు ఏర్పడడంతో విదేశాలకు ఐరన్ ముడి సరుకు వెళ్లాలంటే కర్ణాటక జిల్లా బళ్లారి నుంచిబద్వేల్ పట్టణం మీదుగా వందలాది భారీ వాహనాలుప్రయాణించవలసిన పరిస్థితి ఏర్పడింది. దీనికితోడు బద్వేల్ పట్టణం మీదగా మహానగరాలైనటు వంటి బెంగళూరు చెన్నై, విజయవాడ హైదరాబాద్ నిత్యం వాహనాలు ప్రయాణిస్తూనే ఉంటాయి. వీటి వలన పట్టణంలో ట్రాఫిక్ అంతరాయం కలక్కుండా గతంలో స్థానిక నాలుగు రోడ్ల కూడ లీలో ఇక్కడ నిధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు నాలుగు రోడ్ల కూడలిలో ట్రాఫిక్ అంతరాయాన్ని నిర్మూలించేందుకు ట్రాఫిక్ సిగ్నల్ లైట్లు నుఏర్పాటు చేశారు. కొద్ది రోజులు సజావుగా పనిచేసిన ట్రాఫిక్ సిగ్నల్ లైట్లు గత కొద్ది నెలలుగా పనిచేయకపోవడంతో ఒకపక్క భారీ వాహనాలు మోటారువాహనదారులు ఇష్టానుసారముగా వాహనాలు నడపడంవల్ల నాలుగు రోజుల కూడలీలో ట్రాఫిక్ పద్మ వ్యూహంలా ఏర్పడి అటువాహనదారులను ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. దీనికి తోడు నాలుగు రోడ్ల కూడలి సమీపంలో మైదుకూరు రోడ్లో ఆటో నడిరోడ్డుపై అడ్డదిడ్డంగా నిలిచి ఉండడం వల్ల ట్రాఫిక్ ఎక్కువగా అంతరాయం జరుగుతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రతినిత్యంఅక్కడ విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది ఎంత చెప్పినా వారి మాటలు వినకపోవడంతో ఏమీ చేయలేక సిబ్బంది వెను తిరుగుతున్నారు. నాలుగు రోడ్లు విస్తీర్ణంగా తక్కువగా ఉండడంతో ఏ భారీ వాహనం వచ్చినా ట్రాఫిక్ అంతరాయం ప్రతినిత్యం కలుగుతూనే ఉన్నది. పోలీస్ బాసులు, ఉన్నత అధికారులు వచ్చినప్పుడు మాత్రం ట్రాఫిక్ సమస్య ఉండకపోవడంతో ప్రజలు పడుతున్న ఇబ్బందులు గురించి అధికారులు గుర్తించలేకపోతున్నారని పలువురు విమర్శిస్తున్నారు. సిగ్నల్ లైట్లు మరమ్మతులు చేయించేందుకు నిధులు లేకనొ. దానికి సంబంధించి అధికారులుమరమ్మత్తులు చేయించకపోవడం దారుణమని స్థానిక ప్రజలు విమర్శిస్తున్నరు మేము ప్రయాణించేటప్పుడు మాకు ఎలాంటి ఇబ్బందులు లేవనుకున్నారో ఏమో గాని అధికారులు వాహనదారులు ప్రజలు ట్రాఫిక్ సమస్యల వల్ల ఇబ్బందులకు గురవుతున్న వాళ్ళ అగ చాట్లు వాళ్ళు పడి ప్రయాణిస్తారులేని నిమ్మకు నీరు ఎత్తైనట్లు అధికారులు వ్యవహరించడం దారుణమని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు నాలుగు రోడ్ల కూడలిలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించి వాహనదారులు ప్రజలఇబ్బందులు గురి కాకుండా ట్రాఫిక్సమస్యను పరిష్కరిచాలని స్థానికులు కోరుకుంటున్నారు.

## ప్రభుత్వ కార్యాలయాల్లో సిఎం, డిసిఎం ఫోటోలు ఉండాలి

### – టిడిపి ఉపాధ్యక్షుడు వీరభద్ర



వేంపల్లె, మేజర్‌న్యూస్: ప్రభుత్వ కార్యాలయాల్లో సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్‌ల ఫోటోలు ఉండాలని టిడపి మండల ఉపాధ్యక్షుడు పసుపులేటి వీరభద్ర కోరారు. బుధవారం స్థానిక ఎంఇఓ కార్యాలయాన్ని సందర్శించారు. అనంతరం కార్యాలయంలో ఏపి సిఎం, డిసిఎంల చిత్ర పటాలను ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినప్పుడు సంబంధిత సిఎం, డిసిఎం ఫోటోలు ఉంచడం ఆనవాయితీ అన్నారు. ఈ మేరకు ఎంఇఓ కార్యాలయం వీరి చిత్రపటాలను ఉంచడం జరిగిందన్నారు. ప్రభుత్వం మారిన వీరి చిత్రపటాలను ఎందుకు ఉంచలేదని ఎంఇఓనీ ఆయన ప్రశ్నించారు. అలాగే అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో వీరి చిత్రపటాలను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. టిడిపి నాయకులు వేమాకుమార్, దక్కారమేష్, పవన్, జగదీష్, భాస్కర్, బాబా, ప్రశాంత్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.


## నూతన కలెక్టర్ మర్యాదపూర్వకంగా కలిసిన విజయమ్మ, రితీష్ రెడ్డి



బద్వేల్, మేజర్‌న్యూస్ : కడప జిల్లాకు నూతన కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన చెరుకూరి శ్రీధర్‌ను బుధవారం సాయంత్రం కలెక్టర్ ఛాంబర్‌లో బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త రితేష్ రెడ్డి, కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జా రోషన్న మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి అభినందనలు తెలిపారు బద్వేల్ నియోజకవర్గం లోని పలు సమస్యలపై మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, నియోజకవర్గ సమన్వయకర్త రితీష్ రెడ్డి నూతన జిల్లా కలెక్టర్‌కి వివరంగా తెలిపారు. త్వరలోనే నియోజకవర్గంలో సమస్యలను పరిష్కరిస్తారని ఆయన హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

## ప్రత్యేక ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

### ఎంపీడీవోకు ఎంఈఓలకు వినతి పత్రం



ముద్దనూరు, మేజర్‌న్యూస్: విద్యార్థుల ఆధార్ కార్డులలో సవరణల కోసం, ముద్దనూరు మండల కేంద్రంలో ప్రత్యేక ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ముద్దనూరు మండల విద్యాశాఖ అధికారులు సుబ్బారావు, నాగేశ్వర్ నాయక్ లు ఎంపీడీవో ముకుంద రెడ్డికి వినతి పత్రాన్ని అందించారు. ఈ విషయమై ఉన్నతాధికారుల అనుమతి తీసుకొని, తాత్కాలిక ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని ఎంపీడీవో ముకుందారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ స్కూల్ ఉపాధ్యాయు డు సాంబశివారెడ్డి పాల్గొనడం జరిగింది.

## గండి క్షేత్రం రవీంద్రనాథ్ రెడ్డి ప్రతేక పూజలు



చక్రాయపేట,మేజర్‌న్యూస్: ప్రముఖ గండి క్షేత్రం వీరాంజనేయ స్వామి ఆలయంలో నెల్లూరు ఆర్ఎన్ఆర్ జూనియర్ కాలేజ్ విద్యాసంస్థ ఛైర్మెన్ రవీంద్రనాథ్ రెడ్డి ప్రతేక పూజలు చేసారు.ఆలయ అర్చకులు రఘు స్వామి ఆయనకు ప్రత్యేక దర్శనం చేపించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## అంకాలమ్మపేట ప్రధానోపాధ్యాయులు చిట్టిబాబు పై చర్యలు తీసుకోవాలి

### విద్యార్థి యువజన ప్రజా సంఘాల డిమాండ్




పులివెందుల, మేజర్‌న్యూస్ : విద్యాశాఖను బోగస్ సర్టిఫికెట్లతో ఉద్యోగం పొంది తప్పుదారి పట్టిస్తున్న అంకాలమ్మపేట ప్రధానోపాధ్యాయులు చిట్టిబాబు పై చర్యలు తీసుకోవాలని, విద్యార్థి యువజన ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తూ పులివెందులలోని ఎంఈఓ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్రికాముఖంగా సమాచారాన్ని తెలియజేస్తూ పులివెందుల పట్టణంలోని అంకాలమ్మపేట స్కూల్ ప్రధానోపాధ్యాయులుగా కొనసాగుతున్న మంజుల చిట్టిబాబు బిసి వడ్డెర కులానికి చెందిన వ్యక్తి అయితే ఎస్టీ ఎరుకల కింద రికార్డ్ తయారు చేసి ఎస్సార్ పొంది తప్పుడు దారిలో ఉద్యోగం చేయడం జరుగుతోంది ఆయన పుట్టినప్పటి నుండి పెరిగిన ఊరితో కులాన్ని జిల్లా ఉన్నత అధికారులు జిల్లా విద్యాశాఖ అధికారులు కలెక్టర్ విచారణ చేసి అతను పొందిన ఉద్యోగాన్ని సర్వీస్ నుండి రిమూవ్ చేయాలని మోసపూరితంగా తప్పుడు సర్టిఫికెట్లను సృష్టించుకుని అనేక మార్గాలలో హెచ్ఎం హెూదాను పొందడం ఎస్టి కులం కాకున్నా ఎస్టీ కులం అని చెప్పి ఉద్యోగం పొందడము ఎస్టి కులాన్ని చానా మోసం చేయడమే అని చెప్పేసి మేము విద్యార్థి యువజన ప్రజాసంఘాలుగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ఈ విషయాన్ని కడప జిల్లా కలెక్టర్, విద్యాశాఖ ప్రాంతీయ ఆర్జెడిని జిల్లా డీఈఓలో దృష్టికి తీసుకుపోతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు గడ్డం నరసింహులు మాదిగ, బెనర్జీ, విద్యార్థి సంఘ నాయకులు బయన్న శీను , శేఖర్ ప్రజానాయకులు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కమిషనర్ మనోజ్ రెడ్డి మార్నింగ్ విజిట్



కడప కార్పొరేషన్ మేజర్ న్యూస్ : కడప కమిషనర్ ఎన్. మనోజ్ రెడ్డి బుధవారం మార్నింగ్ విజిట్‌లో భాగంగా జర్నలిస్ట్ పార్క్, అన్నమయ్య సర్కిల్ ప్రాంతాలను ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ అధికా రులతో కలిసి పరిశీలించారు. జర్నలిస్ట్ పార్క్‌లో జరిగిన పనుల నాణ్య తను పరిశీలించారు. పార్క్‌లో గ్రీనరీ సమకూర్చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే, పార్క్ మెయింటెనెన్స్, ప్రజలకు అందుబాటులో ఉంచే విధానాలపై అధికారులకు సూచనలు చేశారు. అన్నమయ్య సర్కిల్ వద్ద నిన్నటి రోజు జరిగిన ఆర్టీసీ బస్సు యాక్సిడెంట్ కారణంగా వాటికి సంబంధించిన మరమ్మత్తులను తక్షణమే చేయించేందుకు ఆర్ అండ్ బి శాఖ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఎన్. మనోజ్ రెడ్డి గారు, అసిస్టెంట్ సిటీ ప్లానర్ మునిరత్నం గారు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ధనలక్ష్మి గారు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మల్లేశ్వర్ గారు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వేణుగోపాల్ గారు మరియు నగరపాలక సిబ్బంది పాల్గొన్నారు.

## కుచ్చుపాప గ్రామంలో పొలం పిలుస్తుంది




చాపాడు, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని చిన్నగురువలూరు, కుచ్చుపాప గ్రామాలలో బుధవారం మండల వ్యవసాయ ఆదికారిని మ్యాగీ ఆధ్వర్యంలో "పొలం పిలుస్తుంది "కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఏవో వరి పొలాలలో ఎరువుల వాడకాల గురించి వివరించారు. వరిలో ఆకుముడత ఎర్రనల్లి పురుగు నివారణల గురించి వివరించారు. రైతు సేవా కేంద్రముల నుండి అందే సేవల గురించి రైతులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అగ్రికల్చరల్ అసిస్టెంట్ మాధవిలత మరియు రైతులు పాల్గొన్నారు.

# తల్లం తిరుపాలు శెట్టి మరణించిన నేత్రదానంతో ఆయన చూపు సజీవం



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణం బాకరాపురం వీధి లోని తల్లం తిరుపాలు శెట్టి (70) మరణించడంతో ఆయన భార్య భ్రమరాంబ, కుమారుడు పవన్ కుమార్, కోడలు లక్ష్మీ ప్రసన్న లు నేత్ర దానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ, స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజుకి సమాచారం ఇవ్వడంతో టెక్నీషియన్ హరీష్‌తో కలిసి మృతుని ఇంటికి వెళ్లి పార్థివ దేహం నుండి కార్నియాలను సేకరించి హైదరాబాద్‌లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధికి పంపినట్లు స్నేహిత అమృత వారు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనిషి మరణానంతరం మట్టిలో కలిసి పోయే నేత్రాలు మట్టి పాలు కాకుండా కాపాడుకుని అంధత్వంతో బాధ పడుతున్న అంధులకు దానం చేసి అంధుల జీవితాలలో వెలుగులు నింపాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉందని, కావున మనిషి మరణించిన తరువాత నేత్రదానం చేయదలచిన వారు 9966509364 లేదా 7093204537 లకు సమాచారం ఇచ్చి నేత్రాలు దానం చేసి మరణం తరువాత కూడా జీవించేలా, అంధులకు ఈ ప్రపంచాన్ని చూపించే ఈ బృహత్కార్యం దేవుడు మనిషి జన్మకు ఇచ్చిన గొప్ప అవకాశంగా భావించి ప్రతి ఒక్క కుటుంబం అంధరహిత సమాజం నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులకు కాంబోజి మహేష్, బంధువులు, సన్నిహితులు, సేవాసమితి బృందం కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

# జాతీయ ఉర్దూ సెమినార్‌ను విజయవంతం చేయండి

### జాతీయ సెమినార్ చీఫ్ ప్యాటర్న్ అమీర్‌బాబు




కడప కార్పొరేషన్, మేజర్‌న్యూస్ : అంజుమన్ తరఖీ ఉర్దూ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ ఉర్దూ సెమినార్‌ను విజయవంతం చేయాలని సెమినార్ చీఫ్ ప్యాటర్న్ అమీర్ బాబు పిలుపునిచ్చారు. కడప నగరంలోని రహమతియ ఫంక్షన్ హాల్ లో అంజుమన్ తరఖీ ఉర్దూ సెమినార్ కమిటీ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అమీర్ బాబు మాట్లాడుతూ ఈ నెల 9,10 తేదీలలో ( శనివారం, ఆదివారం ) కడప నగరంలోని ఎస్‌కేఆర్ మహిళా డిగ్రీ కళాశాల ప్రాంగణంలో జాతీయ సమినార్ నిర్వహిస్తున్నామని ఈ సెమి నార్ రాష్ట్ర మంత్రులు ఎంపీలు ఎమ్మెల్సీలు ఎమ్మెల్యేలు హాజరవుతారని , కవి సమ్మేళనం, విద్యార్థులకు బహుమతులు , ఉత్తమ సేవకులకు అవార్డులు ప్రదానం చేస్తామని పెద్ద సంఖ్యలో ఉర్దూ భాషాభిమానులు, సాహితీ వ్యక్తులు విద్యార్థులు, ఉపాధ్యాయులు , సమాజ సేవకులు హాజరు అవ్వాలని ఆయన కోరారు. అనంతరం ఇటీవల ఢిల్లీలోని ఇందిరా గాంధీ ఇండోర్ స్టేడియంలో జరిగిన జమీయత్ ఉలుమా ఏ హింద్ – వక్ఫ్ బోర్డు బహిరంగ సభలో అతిథిగా పాల్గొని వచ్చిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు అమీర్ బాబుకు తెలుగుదేశం పార్టీ నగర ఉపాధ్యక్షులు పఠాన్ మన్సూర్ ఖాన్ తన మిత్రబృందం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నజీర్ అహ్మద్, సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్, అంజుమన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సత్తార్ సాహిర్, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సత్తార్ ఫైజి, సయ్యద్ హిదాయతుల్లా, కౌన్సిల్ సభ్యులు నసీరుద్దన్, సిరాజ్ బుఖారి, ఇష్తికార్ జమాల్, మన్సూర్ అలీ ఖాన్, సయ్యద్ రహమతుల్లా, రఫీఖ్ ఖాన్, నజీర్ బాషా, నయీమ్, మఖ్బూల్, అధ్యాపకులు డాక్టర్ ఖాజాపీర్, సర్దార్ , ఇంతియాజ్, అన్వర్ హాది తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ ని సన్మానించిన రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షుడు సురేంద్ర రెడ్డి



పులివెందుల, మేజర్‌న్యూస్ : కడప పార్లమెంటుసభ్యుడు వైఎస్ అవినాష్ రెడ్డికి ఇంటర్నేషనల్ హైవే రోడ్లు వర్కింగ్ కమిటీ మెంబర్గా సెంట్రల్ గవర్నమెంట్ ఇవ్వడంతో పులివెందులలో ఆయన నివాసంలో రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి , కదిరి వైఎస్ఆర్సిపి లీగల్ సెల్ నియోజకవర్గ కన్వీనర్ అడ్వకేట్ లింగాల లోకేశ్వర్ రెడ్డి , పి .చంద్రశేఖర్ రెడ్డి మాజీ మండల కన్వీనర్, గాండ్లపెంట. దుశాల్వతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎంపీ అవినాష్ రెడ్డికి హైవే రోడ్ల వర్కింగ్ కమిటీ మెంబర్గా ఇవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ సభ్యులు మరియు వైఎస్ఆర్సిపి పులివెందుల. కదిరి నియోజకవర్గం వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే రిటైర్డ్ ఉద్యోగులను మరల విధులోకి తీసుకోవడం అన్యాయం



బద్వేల్, మేజర్‌న్యూస్: రైల్వే శాఖలో రిటైర్డ్ ఉద్యోగులను మరల విధుల్లోకి తీసుకోవడం అన్యాయమని డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే మస్తాన్ షరీఫ్, ఎస్కే ఆదిల్, రూలర్ కార్యదర్శి యు. బాలగురయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైల్వే శాఖలో రిటైర్డ్ ఉద్యోగులను విధుల్లోకి తీసుకోవడాన్ని వ్యతిరేకిస్తూ, రైల్వేలో ఖాళీగా ఉన్న 2.89 లక్షల పోస్టులకు వెంటనే నోటిఫికేషన్ విడుదల చేసి ఉద్యోగు లను భర్తీ చేయాలని వారు అన్నారు. అదేవిధంగా పేదలకు అందుబాటులో ఉండే మందుల రేట్లు భారీగా పెంచుకోవడానికి అనుమతించిన కేంద్ర ప్రభు త్వం వైఖరిని నిరసిస్తూ బుధవారం బద్వేల్ ఆర్డిఓ ఏవోకి వినతిపత్రం అందజేశారు. భారతదేశంలో ప్రపంచంలో ఎక్కడా లేనంత యువశక్తి ఉన్నప్పటికీ ఉపాధి కల్పనలో బిజెపి కేంద్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందింది. దేశవ్యాప్తంగా ఖాళీగా ఉన్న 9.8 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది. ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేసి యువతకు ఉపాధిని దూరం చేస్తుంది. ఫలితంగా భారతదేశాన్ని నిరుద్యోగ భారతంగా మారుస్తుంది. భారత రైల్వేలో ఇప్పటికే బాగా లాభాలు వచ్చే రైల్వే లైన్లను, రైల్వే స్టేషన్లను పార్సిల్ క్యాటరింగ్ లాంటి వాటిని ప్రైవేటు వారికి అప్ప జెప్పడం వల్ల సామాన్య మధ్య తరగతి ప్రజానీకానికి సర్వీస్ చాలా ఖరీదుగా మా రింది మరోవైపు యువతకు ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు తగ్గిపోయాయి. భార తదేశంలోనే అతిపెద్ద ఉపాధి కల్పన కేంద్రంగా ఉండి రోజు కోట్లాదిమందిని తమ గమ్యస్థానాలకు చేర్చే భారత రైల్వేలో 2023 జూన్ 1 నాటికి 2,61,233 పోస్టులు అందులో కేవలం సేఫ్టీ కేటగిరీలో 53,178 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ రాజ్యసభలో లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. ప్రస్తుతం అవి 2.89 లక్షలు ఖాళీగా ఉన్నట్లు సమాచారం అందుతుంది. ఈ తరుణంలో కేంద్ర ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగులను విధుల్లోకి తీసుకుంటున్నట్లు ప్రకటించింది. దీన్ని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. తక్షణమే రిటైర్డ్ ఉద్యోగులను విధుల్లోకి తీసుకునే ఆలోచనను వెనక్కి తీసుకొని రైల్వేలో ఖాళీగా ఉన్న పోస్టులన్నింటికీ నోటిఫికేషన్లు విడుదల చేయాలని, సాధారణ ప్రజలకు రోజువారీగా సాధారణంగా వచ్చే జబ్బుల సంబంధించిన మందులపై విపరీతంగా రేట్లు పెంచుకోవడానికి కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వడం దారుణమని దీన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శివకుమార్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎండు తెగులు, వేరు కుళ్ళు తెగులు పై అప్రమత్తంగా ఉండాలి

### 'పొలం పిలుస్తోంది'లో ఏ.వో. వెంకటకృష్ణారెడ్డి




ముద్దనూరు, మేజర్‌న్యూస్: శనగ పంటను సాగు చేసే రైతులు ఆ పంటకు సోకే ఎండు తెగులు , వేరు కుళ్ళు తెగుళ్ల పై అప్రమత్తంగా ఉండాలని ముద్దనూరు వ్యవసాయ అధికారి మా రెడ్డి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. ముద్దనూరు మండలంలోని ఓబులాపురం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఓబులాపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ముద్దనూరు మండల వ్యవసాయ అధికారి తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డి మాట్లాడుతూ గ్రామంలో సాగుచేసిన శనగ పంటను పరిశీలించి రైతులకు సూచనలు సలహాలు అందించినట్లు తెలిపారు. ముఖ్యంగా శనగ పంటలో ఎండు తెగులు మరియు వేరు కుళ్ల తెగులు రాకుండా రైతులు జాగ్రత్త పడాలని తెలిపారు. అలాగే ఈ తెగులు రాకుండా ఉండాలంటే ట్రైయికోడెర్మా విరిడీ తో విత్తనశుద్ధి చేసుకుని ఉంటే మంచి ఫలితం ఉంటుందన్నారు. అలాగే 100 కిలోల మాగిన పశువుల ఎరువు మరియు 10 కిలోల ట్రైయికోడెర్మా విరిడీ ని, పొరలు పోరాలుగా వేసుకుని బెల్లం నీటితో కలిపి ద్రావణం చల్లుకుని తర్వాత గోనె సంచులు కప్పుకుని రోజు ఉదయం సాయంత్రం రెండు పూటల నీరు చల్లుకోవాలని ఈ విధంగా ఒక వారం రోజుల పాటు చేస్తే, బాగా బూజు ఏర్పడి, అనంతరం తయారు అయిన కల్చర్‌ను నేరుగా పంటపొలములో గాని, మొక్కల మొదల్ల దగ్గర గాని చల్లుకుంటే మంచి పలితం ఉంటుంది అని తెలిపారు. ఎండు తెగులు మరియు వేరు కుళ్ల తెగులు రాకుండా నివారించుకోవచ్చని అని రైతులకు సూచించారు. అనంతరం బత్తాయి తోట ను పరిశీలించి సూక్ష్మ పోషకాల గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యాన సహాయకురాలు రాధ, గ్రామ నాయకులు ప్రేమ్ నాథ్ రెడ్డి,రామ మోహన్ రెడ్డి, రామసుబ్బారెడ్డి,శివారెడ్డి, గ్రామ రైతులు గ్రామ నౌకర్ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నట్లు తెలిపారు.

# అవధూత శ్రీ కొండయ్యస్వామి 43వ జన్మదినోత్సవ సందర్భంగా ఎడ్ల పందేలు



మైదుకూరు, మేజర్‌న్యూస్ : మైదుకూరు మునిసిపాలిటీ పరిధి, ధరణి తిమ్మాయ పల్లెలో వెలసిన అవధూతశ్రీ కొండయ్య స్వామి 43వ జన్మదినోత్సవ సందర్భంగా వృషభరాజులకు పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వృషభరాజులకు మొదటిబహుమతిగా రూ. 3 లక్షలు, రెండవ బహుమతిగా 2 లక్షల రూపాయలు అందజేశారు. మొదటి బహుమతి దాత ప్రొద్దుటూరుకు చెందిన బుడ్డారామసుబ్బారెడ్డి, రెండవ బహుమతిని కడపకు చెందిన ప్రదీప్ రెడ్డిలు అందజేశారు. 7వ తేదిన బండలాగుడు పోటీల నిర్వహణ ఉంటుంది. ఇందులో మొదటి బహుమతి నుంచి 5 స్థాయి వరకు బహుమతులు అందజేస్తారు. 7వ తేదినే చిన్న బండలాగుడు పోటీలు నిర్వహించనున్నారు. 8వ తేదీన మనుష్యులచే గుండు ఎత్తు పందెం పోటీలు ఉంటాయి. శ్రీ అవధూత కొండయ్య స్వామి జన్మదిన వేడుకలు సందర్భంగా కార్యక్రమాలకు ఏర్పాట్లు ఉంటాయన్నారు.

# కార్మికుల హక్కులను కాపాడండి

## డిప్యూటీ లేబర్ చీఫ్ కమిషనర్‌తో పోరాట కమిటీ చర్చలు



ఓబులవారిపల్లి, మేజర్ న్యూస్ ఏపీఎండీసీ సంస్థ నందు పని చేస్తున్న కార్మిక సమస్యలు ఏపీఎండీసీ యాజమాన్యం అనేక రోజుల నుండి కాలయాపన చేస్తూ పరిష్కారం చేయలేదని, చట్ట ప్రకారం కార్మికులకు రావలసిన హక్కులను ఇవ్వాలని అసిస్టెంట్ లేబర్ కమిషనర్ హైదరాబాద్ వారికి పెట్టిన డిమాండ్స్ లెటర్స్‌కు స్పందించిన డిప్యూటీ చీఫ్ లేబర్ కమీషనర్, అసిస్టెంట్ లేబర్ కమిషనర్ సెంట్రల్ హైదరాబాద్ పోరాట కమిటీ జేఏసీ నాయకులను ఏపీఎండీసీ యాజమాన్యం వారిని ఈ రోజు హైదరాబాద్ నందు డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ ఆఫీస్ నందు చర్చలకు ఆహ్వానించారు. ఈ చర్చలలో పోరాట కమిటీ జేఏసీ కన్వీనర్ ఆర్ వెంకటేష్, పోరాట కమిటీ జేఏసీ నాయకులు ఏపీఎండీసీ యాజమాన్యం తరపున అడిషనల్ జనరల్ మేనేజర్ హెచ్ ఆర్ డి జోసెఫ్ పాల్గొన్నారు. రేకులకుంట వెంకటేష్ మాట్లాడు తూ సమాన పనికి సమాన వేతనంలో 20 శాతం మందికి వారు పనిచేస్తున్న పనిని బట్టి వారికి న్యాయం చేయలేదని, యాజమాన్యం వారు కార్మికుల వద్ద ఎలక్ట్రీషియన్‌గా, మెకానికులుగా, కెమిస్ట్రీలుగా, సర్వేయర్‌లుగా, జియాలజిస్ట్‌లు గా, జనరేటర్ ఆపరేటర్‌లుగా, డ్రాట్మెన్స్‌గా, అకౌంటెంట్‌లుగా, అడ్మినిస్ట్రేషన్ నందు జే ఏ1 గా, సీనియర్ అసిస్టెంట్ లుగా మరి కొంత మంది వద్ద విధులు చేపించు కుంటూ వీరికి వారు పనిచేపించుకుంటున్న హోదా కల్పించకుండా తీవ్ర అన్యాయం చేసారని, ఇప్పటికైనా వీరందరికి న్యాయం చేయాలని, ఈ విషయాలను నూతనంగా వచ్చిన యండి దృష్టికి తీసుకుని వెళ్తామని యాజ మాన్యం డిప్యూటీ చీఫ్ లేబర్ కమీషనర్ కి తెలిపారు. గతంలో యండి 20 శాతం వారికి న్యాయం చేస్తామని యూనియన్స్‌తో మీటిం గ్ ఏర్పాటు చేసారని న్యాయం చేయాలని పోరాట కమిటీ జేఏసీగా గట్టిగా చెప్పటం జరిగినది, ఇందుకు డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ వారికి మీరు ఆథరైజషన్, క్వాలిఫి కేషన్ ఉండి పర్మినెంట్ ఉద్యోగి చేస్తున్న పని చేస్తుంటే కచ్చితంగా మీరు అగ్రిమెంట్ ప్రకారం ఇవ్వవలసిందే అన్నారు. 2021-2022 కు సంబంధించి కార్మికులకు బోనస్ 20 శాతం ఇవ్వవలసి ఉండగా కేవలం 8.33 శాతం ఇవ్వడం అన్యాయం అని, మిగిలిన 11.67 శాతం బోనస్ ఇవ్వాలని తెలిపారు. దీనికి యాజమాన్యం అన్ని సంవత్సరాలు 20శాతం ఇచ్చామని కేవలం ఒక సంవత్సరం ఇవ్వలేదని ఈ విషయం ఎండీ తో మాట్లాడి చేస్తామని అన్నారు, డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ ఒక సంవత్సరం పెద్ద అమౌంట్ కాదు ఇవ్వండి లాస్ రానప్పుడు ఇవ్వవలసినదే అని చెప్పారు. పెండింగ్ మెడికల్ బిల్స్ హెల్త్ ఇండియా కంపెనీ 25 లక్షల రూపాయలు ఏగగొట్టి వెల్లిందని ఆ అమౌంట్ ఏపీఎండీసీ యాజమాన్యం ఇవ్వాలని తెలి పాము, ఈ విషయంలో ఏపీఎండీసీ యాజమాన్యం వారు ఒక మీటింగ్ ఏర్పాటు చేసి హెల్త్ ఇండియా వారిని యూనియన్స్ ని పిలిచి వారితో మాట్లాడి న్యాయం చేస్తామని అన్నారు, దీనికి త్వరగా మీటింగ్ పిలిచి సమస్యని పరిష్కారం చేయాలని డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ చెప్పారు. చనిపోయిన ఏడు మంది కార్మిక కుటుంబాలకు 10లక్షల రూపాయలు డెత్ ఇన్సూరెన్స్ అమౌంట్ ఇవ్వలేదని ఈ అమౌంట్ యాజ మాన్యమే ఇవ్వాలని తెలిపాము, ఇందుకు యాజమాన్యం వారు ప్రమెరికా కాంట్రాక్టర్ పైన కోర్ట్ కి వెళ్లామని, ఏడు మందికి వారి వద్ద ఇప్పిస్తామని అన్నారు, ఇందుకు డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ అది లేట్ గా న్యాయం జరుగుతుంది అని యండితో మాట్లాడి వీరికి త్వరగా న్యాయం చేయాలని అన్నారు. చనిపోయిన, రిటైర్మెంట్ అయిన అవుట్ సోర్సింగ్, ట్రైనీ కార్మికులకు వారి కుటుంబ సభ్యులకు చట్ట ప్రకారం గ్రాట్యూటీ చెల్లించాలని కోరగా కచ్చితనంగా గ్రాట్యూటీ యాక్ట్ ప్రకారం ఇస్తా మని యాజమాన్యం వారు తెలిపారు. ఈ చర్చలలో డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ శ్రీనివాస్, అసిస్టెంట్ లేబర్ కమిషనర్ మహేష్ సెట్టికర్, ఏపీఎండీసీ యాజమాన్యం అడిషనల్ జనరల్ మేనేజర్ జోసెఫ్, పోరాట కమిటీ జేఏసీ కన్వీ నర్ ఆర్ వెంకటేష్, పోరాట కమిటీ నాయకులు గుణిపాటి సుబ్రహ్మణ్యం, గోవిందు వెంకటేష్, ఈశ్వరప్ప, చంద్ర, వెంకటరమణ పాల్గొన్నారు.

# విద్యుత్ అదాలపై ప్రత్యేక సమావేశం




రైల్వే కోడూరు మేజర్‌న్యూస్ (రూరల్) రైల్వే కోడూరు మండలంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ప్రత్యేక విద్యుత్ అదాలత్‌ను సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి చైర్ పర్సన్‌గా శ్రీనివాస ఆంజనేయమూర్తి, కే రామ్మోహన్, ఎస్‌ఎల్ అంజనీ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యుత్ అదాలత్ పై వినియోగదారుల సమస్యలను పరిష్కరించారు. ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్ రాజశేఖర్ రెడ్డి దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ వ్యవస్థ ద్వారా వినియోగదారులు సమస్యలను పరిష్కరించేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఈ సమావేశానికి కోడూరు కోడూరు రూరల్ చిట్వేల్ ఓబులవారిపల్లి, పెనగలూరు, పుల్లంపేట, రాజంపేట తదితర ప్రాంతాల నుండే కాకుండా నందలూరు ఒంటిమిట్ట సిద్దవటం సెక్షన్లకు సంబంధించిన విద్యుత్ అధాలత్ నిర్వహించబడినది. ఈ కార్యక్రమంలో రైల్వే కోడూరు ఏడి భాస్కరరావు ఏఈలు పాల్గొన్నారు.

# నెట్,సెట్ పరీక్షలపై మిట్స్ కళాశాల అవగాహన సదస్సు



కురబలకోట, మేజర్‌న్యూస్ : మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు ఏం.సి.ఏ విభాగము వారు విద్యా ర్థులకు నెట్ సెట్ పరీక్షలపై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. కార్యకమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ ఎస్.అహమ్మద్‌బాషా, సీఈఓ, (ఎయిమ్) అకాడమీ లెర్నింగ్, కడప పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేషనల్ ఎన్‌ఈటీ, ఎస్‌ఈటీ పరీక్షల ప్రాముఖ్యతని విద్యార్థులకు వివరించారు. నెట్ (ఎన్‌ఈటీ) సెట్ (ఎస్‌ఈటీ) సర్టిఫికేషన్‌లు విద్యార్థుల ప్రొఫైల్‌లను పెంచుతాయని,ఉద్యోగ విపణిలో వారిని మరింత పోటీతత్వంగా మార్చగలవని ఈ పరీక్షలలో రాణించడానికి అవసరమైన సిలబస్, అర్హత ప్రమా ణాలు, పరీక్షల సరళి ప్రిపరేషన్ మెళుకువలపై విద్యార్థులకు వివరించడం జరిగింది. నిర్మాణాత్మక అధ్యయన విధానాన్ని అవలంబించాలనిరిఫరెన్స్ పుస్తకాలు, ఆన్ లైన్ స్టడీ మెటీరియల్స్ మాక్ టెస్ట్‌లతో సహా అందుబాటులో ఉన్న వనరులను ఉపయోగించుకోవాలని వారిని ప్రోత్సహించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సి పాల్ రామనాథన్,ఎం.సి.ఏ విభాగాధిపతి డాక్టర్ నవీన్ కుమార్,విద్యార్థులు పాల్గొన్నారు.

# వయోవృద్ధుల జీవితాలకు అద్దంపట్టే లఘుచిత్రం కనువిప్పు

## - 10వ తేదీన విజయోత్సవ వేడుకలు




మదనపల్లె, మేజర్‌న్యూస్ : వృద్ధాప్యంలో ఆర్థిక ఇబ్బందులు వయోవృద్ధులకు సమస్య కాకుండా లఘుచిత్రం ద్వారా రివర్స్ మార్ట్ గేజ్ స్కీం గురించి సరికొత్త సందేశం ఇచ్చిన కనువిప్పు చిత్ర విజయోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు చిత్ర నిర్మాత, సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్. మునిగోపాలకృష్ణ పేర్కొన్నారు. లఘుచిత్రం కథానాయకుడు డాక్టర్ గొల్లపూడి తిరుపతి రావు, చిత్రం కథానాయకురాలు రిటైర్డ్ జిల్లా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ధనలక్ష్మి,దర్శకులు రాజా అశ్వర్థ,కథా రచయిత టి.ఎస్.ఏ కృష్ణమూర్తి, రాజ గోపాల్ చిత్రం నటీనటులు,సాంకేతిక సిబ్బందికి అభినందనలు తెలిపారు. ఈ చిత్రం విడుదల చేసిన 12 రోజుల్లోపే 15 కంటే దేశాల్లోను,ఆల్ ఇండియా ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణా రాష్ట్రాల్లో 14 వేల మందికిపైగా వీక్షించడం అద్భుతమని నిర్మాత ఎన్.మునిగోపాల కృష్ణ హర్షం వ్యక్తం చేశారు. ఇందులో బాగంగా ఈనెల 10వ తేదిన స్థానిక జి.ఆర్.టి హైస్కూల్ నందు విజయోత్సవ వేడుకలు నిర్వహించి కనువిప్పు లఘుచిత్రంలో భాగస్వాము లైన నటీనటులకు సాంకేతిక సిబ్బందికి పుష్ప గుచ్ఛం, శాలువ, జ్ఞాపికలతో సన్మానించడం జరుగుతుందని చెప్పారు. ఈ లఘుచిత్రం ఇంత అద్భుతంగా రాణించడానికి సహకరించిన నటీనటులు సాంకేతిక సిబ్బందికి ప్రత్యేకంగా అభినందించారు. ఈ చిత్రాన్ని ఆదరించిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు చెప్పారు. గొల్లపూడి తిరుపతిరావు మాట్లాడుతూ వయోవృద్ధులు వయోభారంతో ఉన్న సమయంలో ఆర్థిక ఇబ్బందులతో జీవన ప్రయాణం సాగిస్తుంటారని అలాంటి వారికి ఈ కనువిప్పు లఘుచిత్రం గొప్ప సందేశం ఇచ్చి రివర్స్ మార్ట్ గేజ్ అనే స్కీం గురించి అవగాహన కల్పించడం సంతోషంగా ఉందన్నారు. ఈ చిత్రం వయో వృద్ధుల జీవితాలకు కనువిప్పు కలిగిస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

# ఎగ్జిబిషన్ నందు చైతన్య సంస్థ చిన్నారుల సందడి



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : పట్టణంలోని దేవతా నగర్ నందు గల చైతన్య స్వచ్ఛంద సేవాసంస్థలో ఆశ్రయం పొందుతున్న 95 మంది చిన్నా రులు సిబ్బందితో లండన్ బ్రిడ్జ్ ఎగ్జిబిషన్ ను వీక్షించారు. లండన్ బ్రిడ్జ్ యాజమాన్యం వారు చైతన్య స్వచ్ఛంద సేవాసంస్థలో చిన్నారులకు సిబ్బందికి ఉచిత ప్రవేశాన్ని కల్పించారు. చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ చిన్నారులు లండన్ బ్రిడ్జ్ ఎగ్జిబిషన్లోని కొలంబస్,బ్రేక్ డాన్స్,డ్రాగన్,త్రీడీ షో, ఏరోప్లేన్, బైక్, వాటర్ గేమ్స్, జాయింట్ వీల్ ఎక్కి సందడి చేశారు. అనంతరం చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు ఎంపీ ఆనందన్ చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థలోని నిరాధారణకు గురైన చిన్నారులకు ఉచిత ఎగ్జిబిషన్ ప్రవేశం కల్పించిన లండన్‌బ్రిడ్జ్ ఎగ్జిబిషన్ యాజమాన్యం,కో-ఆర్డినేటర్ కలకడ వేణు గోపాల్ కి ధన్యవాదాలు తెలియజేశారు.

# బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులకు సన్మానం




చిన్నమండెంమేజర్ న్యూస్ మండలంలోని మల్లూరు జిల్లా ఉన్నత పరిషత్ పాఠశాల యందు సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తూ రాయచోడికి బదిలీ అవుతున్న మహాలక్ష్మిని సిఆర్పిఎఫ్ పనిచేస్తున్న రమాదేవిని ఇరువురిని హెడ్మాస్టర్ ఆధ్వర్యంలో సన్మానం చేయడం జరిగినట్లు ఉపాధ్యాయులు తెలిపారు. కార్యక్రమంలో స్కూల్ కమిటీ చైర్మన్ బాబ్జి ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# సింగారెడ్డి పల్లి పంచాయతీలో పొలం పిలుస్తోంది




పెనగలూరు, మేజర్ న్యూస్ మండల పరిధిలోని సింగారెడ్డి పల్లి గ్రామపంచాయతీలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని రైతుల పంట పొలాల్లో నిర్వహిస్తున్నట్లు తామే స్వయంగా గ్రామంలోని రైతుల వద్దకు వెళ్లి పంట పొలాల సంరక్షణ కొరకు చర్యలు చేపడుతున్నట్లు మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ మామిడి పంటలో తీసుకోవలసిన సస్యరక్షణ చర్యలు ఎరువుల వాడకం గురించి రైతులు అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. అనంతరం మామిడి తోటలు పరిశీలించి పోషక లోపాల నివారణకు ఫార్ములా 4 లీటర్లకి రెండు గ్రాములు చొప్పున మామిడి చెట్లపై పిచికారి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారి సురేష్ బాబు,రైతు సేవ కేంద్ర సిబ్బంది హర్షవర్ధన్,షమీ మరియు గ్రామ రైతు సోదరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారంపై శ్రద్ధ చూపండి

## ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ శ్రీధర్ చామకూరి



పెనగలూరు, మేజర్ న్యూస్ పెనగలూరు మండలం ఎంపీడీవో కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆకస్మికంగా సంద ర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇన్చార్జి ఆర్డీవో, మండల ఎంపీడీవో హరి, డిప్యూటీ తాసిల్దార్ జ్యోతి, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వీఆర్వోలు, పంచాయతీ సెక్రటరీలు, గ్రామ సర్వేయర్లు, తదితరులతో పి జి ఆర్ ఎస్ ద్వారా వచ్చే అర్జీలు, గ్రామసభల నిర్వహణ, ఫ్రీ హోల్డ్ భూముల రీ వెరిఫికేషన్, ఉచిత ఇసుక పాలసీ, ఎన్టీఆర్ హౌసింగ్ పథ కం అంశాలపై సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ ద్వారా వచ్చే అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని, అర్జీదారుడు దగ్గరికి వెళ్లి క్షేత్రస్థాయిలో పరిశీలించిన తర్వాతనే అర్జీని పూర్తిగా పరిష్కరించినట్లు అవుతుందని తెలిపారు. ఫ్రీ హోల్డ్ భూముల రీ వెరిఫికేషన్ ప్రక్రియకు సంబం ధించి గ్రామ సభల నిర్వహణ ద్వారా వచ్చిన వివిధ రకాల అర్జీల పై దృష్టి సారించి వాటిని వెంటనే పరిష్కరించాలన్నారు. మండలంలో ఉచిత ఇసుక పాలసీ పక్కాగా అమలు అవ్వాలని ఆదేశించారు. ఇంజనీరింగ్ అసిస్టెం ట్లను ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్టీఆర్ హౌసింగ్ పథకంలో పురోగతి పెంచాలని, మౌలిక సదుపాయాలు అందరికీ అందేలా చూడాలని ఆదేశించారు. సమావేశంలో రాజంపేట ఇన్చార్జి ఆర్డిఓ లీలారాణి, పాల్గొన్నారు.

# ప్రసారభారతి కేంద్రంలో కళాకారుడిగా తుమ్మల హరినాథ్




లక్కిరెడ్డిపల్లె, మేజర్న్యూస్ అన్న మయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి మండలం మ ద్దిరేవుల గ్రామం ఈడిగపల్లి చెందిన విలేఖరి, కళాకారుడు తుమ్మల హరినాథ్ గతలో ఆకాశ వాణి ఆల్ ఇండియా రేడియో కడపలో నిర్వ హించిన ఆడిసిన్ కార్యక్రమాలలో "బి" గ్రేడ్ కళాకారుడిగా...అటు రంగస్థలం, ఇటు జాన పదంలలో ఎంపిక అయినట్లు తుమ్మల హరి నాథ్ తెలిపారు. ఉమ్మడి కడప, అన్న మయ్య జిల్లాలలో మాస్టర్ భజన గురువుగా, కోలా టం మాస్టర్గా పలువురికి కోలాటం, తాళం భజనలో శిక్షణ ఇచ్చి కళాకారులుగా తయా రు చేసిన తుమ్మల హరినాథ్ను పలు వురు కళాకారులు ఈ సందర్భంగా అభినందిం చారు..సత్య హరిశ్చంద్ర, శ్రీకృష్ణ రాయ భారం, గయోపాఖ్యానం, శ్రీ వేంకటేశ్వర మహత్యం, తదితర నాటకాలలో శ్రీకృష్ణుడు , సత్య హరిశ్చంద్ర, శ్రీ వేంకటేశ్వరస్వామి పాత్ర లు వేసి ప్రేక్షకుల మన్ననలు పొందిన తుమ్మల హరినాథ్ ను టిటిడి అన్నమాచార్య ప్రాజెక్ట్ హార్మోనిస్ట్ జి. మహాదేవ, గాయకులు రామకృష్ణ, బ్రహ్మానందరెడ్డి, రాజగోపాల్, తపలిస్ట్ లు శర్మ స్వామి, సురేష్, వెంకటేష్., నరేష్., తిప్పయ్య.,రామాంజులు., హార్మోనిస్ట్ లు వల్లిసాబ్ , పార్థసారథి స్వామి, జి. బాబు, గాయని లక్ష్మీదేవి అభినందించారు. ఆకాశ వాణి ఆల్ ఇండియా రేడియో ప్రసార భారతి లో "బి" గ్రేడ్ కళాకారుడిగా ఎంపిక కావ డం పట్ల వారు ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్ లో తుమ్మల. హరినాథ్ ఆకాశవాణి ఆల్ ఇండియా రేడియో ప్రసారాలలో తన గానా మృతం వినిపించి మంచి గ్రేడ్ సాధించాలని, పలు, డ్రామాలు, నాటకాల్లో వివిధ పాత్రలువేసి ప్రదర్శనలు ఇచ్చి ప్రేక్షక ప్రజల, నాయకుల ,పెద్దల ,కళాకారుల మన్ననలు, సన్మానాలు, అవార్డులు ఆయన పొందాలని వారు ఆకాంక్షించారు.

# రైతుల అభివృద్ధి - చంద్రబాబు లక్ష్యం

**ఎన్డీఏ ప్రభుత్వంలో - ప్రతి రైతు అభివృద్ధే ధ్యేయం - కొప్పోలి చెరువు నుంచి ఆయకట్టు కాలువలకు నీరు**

**రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి..**




వల్లూరు, మేజర్న్యూస్ : రైతులు దేశానికి వెన్నుముక లాంటివారు, ఎన్డీఏ ప్రభుత్వంలో రైతు అభివృద్ధే లక్ష్యంగా ముఖ్య మంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు కమ లాపురం నియోజకవర్గ ఇన్చార్జి పుత్త నరసింహారెడ్డి అన్నారు, మం డల పరిధిలోని కొప్పోలి గ్రామం చెరువు నుంచి ఆయకట్టు కాలు వలకు బుధవారం అధికారులతో కలిసి నీరు విడుదల చేసిన పుత్తా నరసింహారెడ్డి, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువుల్లో నీరు ఉంటే ఆ దరిదాపుల్లోని పంట పొలాలకు ఎంతో ఉపయోగపడు తుందన్నారు, కొప్పోలి చెరువు ద్వారా ఆయకట్టులో కొప్పోలి, పుత్త చిన్నాయపల్లి, బోరెడ్డిపల్లి, గొల్లఓబయపల్లి తదితర గ్రామాలలోని 500 ఎకరాల భూములకు ఈ నీరు ఉపయోగపడుతుందన్నారు, ఎన్డీఏ కూటమి అధికారం చేపట్టినప్పటి నుంచి ముఖ్యమంత్రి నారా చంద్రబా బు ఆధ్వర్యంలో ప్రతి ఎకరాకు రైతులకు నీరు అందించే కార్యక్రమం చేపట్టారని తెలిపారు, గత వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రైతులను పట్టించుకోలేదని అన్నారు, రైతు రాజుగా బతకాలన్నదే చంద్రబాబు ఉద్దేశ్యమన్నారు, దేశానికి వెన్నుముక లాంటి రైతులు బాగుంటేనే అందరం బాగుంటామని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఈఈ వెంకటరామయ్య, డిఇ జగదీశ్వర్ రెడ్డి, డిఈ శేషుబాబు, ఏఈ శంకరయ్య, ఎమ్మార్వో శ్రీవాణి, సీఐ రోషిన్, వల్లూరు మండల టిడిపి అధ్యక్షుడు లేబాక నాగేశ్వర రెడ్డి, కొప్పోలి టిడిపి నాయకులు కల్లూరు ఓబుల్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ జయసుబ్బారెడ్డి, మండల క్లస్టర్ ఇంచార్జ్ మాజీ సర్పంచ్ కల్లూరు శ్రీనివాసులు రెడ్డి, లక్ష్మారెడ్డి, విజయ రెడ్డి, బాల్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, శివారెడ్డి, ధర్మారెడ్డి, ఎర్ర మాచు రామసుబ్బారెడ్డి, ఫైర్ శివారెడ్డి, మండల కార్యనిర్వాహ కార్య దర్శి ఎల్లప్ప గారి రామచంద్రారెడ్డి, దిగువపల్లి టిడిపి నాయకుడు సుధా మదన్మోహన్ రెడ్డి, సుధా రమణారెడ్డి, కడప పార్లమెంట్ తెలుగు యువత సెక్రటరీ కొప్పల చిట్టిబాబు, మండల తెలుగు యువత అధ్య క్షుడు నాగసుబ్బారెడ్డి, వెంకటసుబ్బయ్య యాదవ్, ఓబులేష్ యాదవ్, ఇసుకపల్లి వెంకట సుబ్బారెడ్డి, మధుసూదన్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, రైతులు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# పాఠశాలల సమస్యలు పరిష్కరిస్తాం

**కస్తూరిబా మోడల్ స్కూల్లో తనిఖీ చేసిన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ముక్కా వరలక్ష్మి**





పుల్లంపేట, మేజర్న్యూస్ పాఠశాల నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు ఎల్ల ప్పుడూ అందుబాటులో ఉంటామని రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్, టిడిపి మహిళా నాయకురాలు ముక్కా వరలక్ష్మి తెలియజేశారు. బుధవారం పుల్లంపేట మండలంలోని కస్తూరి బా స్కూల్ మోడల్ స్కూల్ని వారు ఆకస్మికంగా తనిఖీ చేసారు.ఈ సందర్భంగా అక్కడున్న సమస్యలను తెలుసుకొని పిల్లలకు ఆటస్థలం సరిగా లేకపోవడంతో వరలక్ష్మి సొంత డబ్బులతో తయారు చేపిస్తానని హామీ ఇచ్చారు, ఆరో ఫిల్టర్ సక్రమంగా పనిచేయడం లేదని తెలుసుకొని వెంటనే స్పందించి రిపేర్ చేపించడానికి అయ్యే ఖర్చును కూడా భరిస్తామని చెప్పారు. అక్కడ వంట సామాగ్రి గ్రైండర్, దోస ఇడ్లీ పరికరాలు పంపిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్ ముక్కా వరలక్ష్మి మాట్లాడుతూ స్కూల్ను శుభ్రంగా ఉంచుకోవాలని పరిస రాలను శుభ్రంగా ఉంచుకోవాలని, పిల్లలకు విద్యాబోధన సక్రమంగా ఉండాలని క్రమ శిక్షణ నేర్పించాలని కోరారు. స్కూల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరిగిన, పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా కూడా ప్రభుత్వం దృష్టిలో మీరు కఠినంగా శిక్షించ బడతారని హెచ్చరిం చారు. కార్యక్రమంలో కస్తూర్బా ప్రిన్సిపాల్ రూత్ మేరీ, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ లీలా శ్రీహరి, జనసేన రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి తాతంశెట్టినాగేంద్ర, పుల్లంపేట తెలుగు దేశంపార్టీ ఉపాధ్యక్షులుచంద్రశేఖర్ నాయుడు, సింగ మాల రాహుల్ రెడ్డి, సాయిగిరీష్ రెడ్డి పాల్గొన్నారు.

# జాతీయస్థాయి పోటీలకు ప్రగతి విద్యార్థి ఎం మోక్ష

**చైర్మన్ ఆర్. రాఘవరెడ్డి**



కమలాపురం, మేజర్న్యూస్ : కమలాపురం పట్టణంలోని ప్రగతి ఇంగ్లీష్ మీడి యం హై స్కూల్ కి చెందిన ఎం. మోక్ష అనే విద్యార్థిని జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ ఆర్ రాఘవరెడ్డి తెలిపారు. ఈనెల మూడు నాలుగో తేదీలలో పులి వెందులలో జరిగిన రాష్ట్రస్థాయి సాఫ్ట్ టెన్నిస్ పోటీలలో ఎం. మోక్ష అద్భుత ప్రతిభను కనబ రిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైందన్నారు. మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని దివాస్లో డిసెంబర్ నెలలో జరిగే జాతీయస్థాయి పోటీలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరఫున ఆడనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మోక్షను అభినందించారు. జాతీయస్థాయిలో కూడా అద్భుత ప్రదర్శనను కనబరిచి పథకాన్ని సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల ఇన్చార్జి జో హెన్నాస్, పి.ఈ. టీ ఈషాక్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి త్రిపుల్ జంప్ పోటీలకు ఎంపిక

**వెంకటాపురం జడ్పీ హైస్కూల్ విద్యార్థి**



పోరుమామిళ్ళరూరల్, మేజర్న్యూస్ : పోరుమామిళ్ల మం డల పరిధిలోని వెంకటాపురం జి ల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న గంపవెంకట తరుణ్ జాతీయస్థాయి త్రిపుల్ జంప్ పోటీ లకు ఎన్నికైనట్లు పాఠశాల ప్రధా నోపాధ్యాయులు బి. బాల అంకి రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా బుధవారం పాఠశాలలో విద్యార్థి జాతీయస్థాయిలో ఎన్నికయ్యేం దుకు కృషిచేసిన వ్యాయామ ఉపాధ్యాయుడు సి.రామకృష్ణను మండలస్థాయి నుంచి అంచలంచ లుగా ప్రతిభను ప్రదర్శిస్తూ జాతీయ స్థాయికి ఎన్నికైన పదవ తరగ తి విద్యార్థి గంప వెంకట తరుణ్ ను పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అభినందిస్తూ జాతీయస్థాయిలో కూడా ప్ర తిభ కనబరచాలని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యా యులు దయాబిక్షం, వ్యాయామ ఉపాధ్యాయుడు రామకృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా వై.యస్. వెంకట రెడ్డి పుట్టినరోజు వేడుకలు



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణంలోని భాకారపురం వైయస్ ప్రతాప్ రెడ్డి కార్యాలయం నందు బుధవారం వైయస్ వెంకట రెడ్డి 54 వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి జన్మదిన పురస్కరించుకొని వైఎస్ ప్రతాప్ రెడ్డి హైకోర్టు అడ్వకేట్ సందు సతీష్, తొండూరు యన్.భాస్కర రెడ్డి, మొయిళ్ల కైలాస్ నాథ్ రెడ్డి, చావ్వ దుష్యంత్ రెడ్డి, ఆఫీస్ సిబ్బంది అభిమానుల మధ్య కేక్ కట్ చేసి ప్రతాప్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకుంటూ అందరి ఆదర అభిమానాలు పొందాలని కోరుకుంటున్నాను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బంధుమిత్రులు అభిమానులు స్నేహితులు పాల్గొన్నారు.

# కువైట్ బాధితులకు అండగా ఉంటాం

## ఎన్ఆర్ఐ రహమతుల్లా షేక్



కడప సిటి, మేజర్‌న్యూస్: రాష్ట్రవ్యాప్తంగానే కాకుండా జిల్లాలో అనేక మంది కువైట్, సౌదీ అరేబియా ఖత్తర్ లాంటి గల్ఫ్ దేశాలకు ఉపాధి అవకాశాల కోసం వెళ్లారని ఏ సమస్య వచ్చినా తాము పూర్తిగా అండగా ఉంటామని తెలుగు దేశం పార్టీ ఎన్ఆర్ఐ విభాగం రాష్ట్ర ఉపాధ్య క్షుడు రహమతుల్లా షేక్ అన్నారు మంగళవారం దేవుని కడప రోడ్ మాసాపేటలో ఆయన ఎన్ఆర్ఐ కార్యాలయాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు దీనిని కడప ఎమ్మెల్యే ఆర్.మాధవి రెడ్డి, టిడిపి పోలీట్ బ్యూరో సభ్యుడు ఆర్ శ్రీనివాసులు రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఎస్. అమీర్ బాబులు పాల్గొని లాంఛనంగా ప్రారంభించడం పట్ల ఆయన కృత జ్ఞతలు తెలిపారు ఇటీవల కాలంలో గల్ఫ్ దేశాల్లో అవస్థలు పడుతున్న ఎంతో మంది ఆంధ్రులు సోషల్ మీడియాలో తమ గోడును చెప్పుకున్నారని దాంతో స్పందించిన తమ యువనేత రాష్ట్ర మంత్రి నారా లోకేష్ వారికి సహాయ సహకారాలు అందించి స్వంత గ్రామాలకు చేర్చిన విష యాన్ని రహమతుల్లా గుర్తు చేశారు.ఆంధ్ర గల్ఫ్ బాధితుల సహాయార్థం విజయ వాడ లో ప్రధాన కార్యాలయం ఉందని చెప్పారు అలాగే జిల్లా బాదితులను ఆదుకొనేందుకు ఈ కార్యాలయాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు ఈ సమావేశంలో టిడిపి నాయకులు మాసాపేట శివ, జయకుమార్,జేకే తదితరులు పాల్గొన్నారు

# దౌర్జన్యంగా గోడను కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలి



కడప సిటి, మేజర్‌న్యూస్: తమ ప్లాట్ల వద్ద నిర్మించిన ప్రహరీగోడను కొంత మంది వ్యక్తులు దౌర్జన్యంగా కూల్చి వేశారని వారిపై చట్టప రమైన చర్యలు తీసుకోవాలని బాదితులు జాకీర్ ఖాన్, అబ్దుల్ రహిమాన్, రషీద్,ఫయాజ్ లు ఆరోపించారు మంగళవారం స్థానిక వైఎ స్సార్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు ఎస్ బి ఐ కాలనీ పీస్ కార్యాలయం ఎదురుగా రామరాజు పల్లె పొలం సర్వే నంబర్ 113 లో 18 ఎకరాల భూమి ఉందని అందులో 15 మంది కి ప్లాట్లు ఉన్నాయని చెప్పారు ఈ భూమిని 1974 లో ఇతరుల చేత కొనుగోలు చేశామని చెప్పారు అయితే కొందరు తాము టిడిపి నాయకులమని చెప్పి దౌర్జన్యంగా తమ ప్లాట్ల వద్ద ఉన్న గోడను కూల్చారని చెప్పారు ఇందులో దాసరి శేఖర్ బాబు, ప్రదీప్ లతో పాటు మరో ఇద్దరు వ్యక్తులు వచ్చారని తెలిపారు. ఈ విషయం పై గతంలో కలె క్టర్, ఎస్పీ, జాయింట్ కలెక్టర్లకు పిర్యాదు చేయడం జరిగిందని చెప్పారు. దీనికి సంబం ధించిన ఒరిజినల్ డాక్యుమెం ట్లు తమ వద్ద ఉన్నాయని చెప్పారు కాబట్టి జిల్లా అధికారులు పూర్వాప రాలు పరిశీలించి తమకు న్యాయం చేయాలని కోరారు.

# రహదారుల వెడల్పుకు అనుమతులు ఇవ్వండి

## కేంద్ర క్యాబినెట్ మంత్రికి ఎంపీ లేక



పులివెందుల మేజర్‌న్యూస్ : కేంద్ర క్యాబినెట్ మంత్రి, నితిన్ జైరాం గడ్కరీకి లేఖ రాసిన కడప పార్ల మెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి రహదారుల వెడల్పుకు అనుమతులు ఇవ్వాలని లేక ద్వారా అభ్య ర్థన తెలిపారు. 2024-25 వార్షిక ప్రణాళిక కింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఎన్. హెచ్ -716 లోని కడప- ముద్దనూరు రీచ్ మధ్య ప్రస్తుతం ఉన్న 2 లేన్ల రహదారిని వెడల్పు చేయడాని కి మరియు బలోపేతం చేయడానికి అనుమతి ఇవ్వాలని అభ్యర్థన ఎంపీ అవినాష్ రెడ్డి చేశారు .రేణిగుంట - ముద్దనూరు రోడ్డు (ఎన్.హెచ్-716) అత్యంత ముఖ్యమైన జాతీయ రహదారి. ఇది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కోడూరు, రాజంపేట, కడప, కమలాపురం, యర్రగుంట్ల, చిలమకూరు మరియు ముద్దనూరు మొదలైన ముఖ్యమైన పారిశ్రామిక, వాణిజ్య పట్టణాల గుండా వెళు తుంది. ఇదే కాకుండా కడప స్లాబ్ పరిశ్రమలు, భారతి, జువారి, ఐసిఎల్ వంటి ముఖ్యమైన సిమెంట్ పరిశ్రమలు మరియు ముఖ్యమైన రాయలసీమ థర్మల్ పవర్ ప్లాంట్ యర్రగుంట్ల మరియు ముద్దనూరు పట్టణాల చుట్టు పక్కల ఉన్నాయి. ప్రస్తుతం ఉన్న 2 లేన్ల రహదారిపై ట్రాఫిక్ తీవ్రత చాలా ఎక్కువగా ఉంది. దీంతో పాటు వాణిజ్య వాహనాలు ఈ రహదారిపై పెద్ద ఎత్తున రాకపోకలు సాగిస్తున్నాయి. వాణిజ్య వాహనాల రద్దీ ఎక్కువగా ఉండడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రధాన పరిశ్రమలు ఉన్న ప్రాంతంతో పాటు భౌగోళిక ప్రాముఖ్యతను, ట్రాఫిక్ భద్రత దృష్ట్యా కడప, ముద్దనూరు పట్టణాల్లో ప్రాధాన్య క్రమంలో నాలుగు వరుసల రహదారిని నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉంది , కడప నుంచి రేణిగుంట వరకు సుమారు 130 కిలోమీటర్ల మేర రహదారిని నాలుగు లేన్ల రహదారిగా అభివృద్ధి చేసేందుకు ఎన్ హెచ్ ఏఐ ఇప్పటికే మంజూరు చేసిన విషయాన్ని మీ దృష్టికి తీసుకొస్తున్నా. నాలుగు లేన్ల లక్ష్యాన్ని నెరవేర్చడంలో భాగంగా ఎన్ హెచ్ -716 అయిన ముద్దనూరు నుండి కడప వరకు బ్యాలెన్స్ రీచ్ మెరుగుపరచడం చాలా అవసరం ఉం ది. దీంతో పై మార్గాన్ని 4 లేన్లుగా అభివృద్ధి చేయడం వల్ల టోల్ ద్వారా నెలకు సుమారు 3.00 కోట్ల రూపాయల ఆదాయం లబి స్తుంది. పై పనులకు సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీ ఆర్)ను విజయవాడలోని ఇంజినీర్ ఇన్ చీఫ్ (ఆర్ అండ్ బీ) కి ఇటీవల 2024-25 వార్షిక ప్రణాళిక కింద ఆమోదం కోసం న్యూఢి ల్లీలోని ఎంఓఆర్టీ అండ్ హెచ్ కు సమర్పించినట్లు తెలిసింది.ఈ నేపథ్యంలో ఎన్ హెచ్ -716లోని కడప- ముద్దనూరు పట్టణాల మధ్య నాలుగు వరుసల రహదారి మంజూరుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఈ లేఖ ద్వారా మిమ్మల్ని కోరుతున్నాను.ఈ విషయంలో సత్వరమే సానుకూల స్పందన వస్తుందని ఆశాభావం వ్యక్తం చేయడం జరుగుతుందని వైయస్ అవినాష్ రెడ్డి తెలిపారు.

# బ్రాహ్మణులను అవమాన పరుస్తున్న టిడిపి

## తిరుమల తిరుపతి దేవస్థాన కమిటీలో ప్రాతినిధ్యం ఇవ్వకపోవడం అవమానకరం

## వైసిపి నాయకుడు కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ విమర్శ



కమలాపురం, మేజర్‌న్యూస్ రాష్ట్రంలోని అధికార తెలుగు దేశం పార్టీ బ్రాహ్మణులకు తీరని అన్యాయం చేసి అవమాన పరు స్తోందని వైసీపీ రాష్ట్ర నాయకుడు కాశీ భట్ల సత్య సాయినాథ్ శర్మ తెలుగుదేశం పార్టీ పై ధ్వజమెత్తారు. కమలాపురంలో బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్రం లో అధి కారంలోకి వస్తే బ్రాహ్మణ సామాజిక వర్గానికి అధిక ప్రాధాన్యత ఇస్తా నని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీని ఆయన తుంగలో తొక్కారన్నారు. రాష్ట్రంలోని దేవాల యాల కమిటీలలో బ్రాహ్మణులకు స్థానం కల్పిస్తానని కూటమి ప్రభు త్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయు డు స్వయంగా ప్రకటించినప్పటికీ ఆచరణలో అమలు చేయలేకపోవ డం బ్రాహ్మణులపై ఆయనకున్న కపట ప్రేమకు నిదర్శనమన్నారు. తిరుమల తిరుపతి దేవస్థాన బోర్డు మెంబర్లలో తెలుగుదేశం పార్టీ తర ఫున ఒక బ్రాహ్మణుడికి కూడా స్థానం కల్పించక రాష్ట్రంలోని యావ త్ బ్రాహ్మణ సామాజిక వర్గాన్ని అవమానపరిచారన్నారు. టీటీడీ బోర్డు లో బ్రాహ్మణులకు స్థానం దక్కుతుందని అనేకమంది రాష్ట్రంలోని తెలుగు దేశం పార్టీ బ్రాహ్మణ నాయకులు ఆశించారని అయితే బోర్డు నియామకంలో బ్రాహ్మణ సామాజిక వర్గాన్ని ఏమాత్రం పరిగణలోకి తీసుకోకపోవడంతో రాష్ట్రంలోని బ్రాహ్మణ సామాజిక వర్గాల్లో తీవ్ర నిరసన వ్యక్తమవుతోందన్నారు. టీటీడీ బోర్డులో మొత్తం 29 మంది మెంబర్లను నియమించినప్పటికీ తెలుగుదేశం పార్టీ ఒక బ్రాహ్మణు డికి కూడా అవకాశం ఇవ్వకపోవడం విచారకరమన్నారు. అలాగే రాష్ట్రంలో 21 కార్పొరేషన్లకు చైర్మన్లను నియమించి నప్పటికీ తెలుగు దేశం పార్టీ తరఫున ఒక బ్రాహ్మణునికి కూడా కార్పొరేషన్ లో స్థానం కల్పించకపోవడం చంద్రబాబు నాయుడు బ్రాహ్మణుడ పట్ల తీవ్ర వివక్ష చూపుతున్నారని అర్థమ వు తోందన్నారు. 20 24 ఎన్నికలకు ముందు రాష్ట్రంలోని బ్రాహ్మణ సామాజిక వర్గాన్ని తె లుగుదేశం పార్టీ విజ యం కోసం వాడుకున్న చంద్రబాబు నాయుడు అధికారం వచ్చిన తర్వా త బ్రాహ్మణుల పట్ల చిన్నచూపు చూస్తుండ డం భావ్యం కాదన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రతిపక్ష స్థానంలో గత ఐదు సంవత్సరాలుగా తాను వైసిపి పై పోరా టం చేసినప్పటికీ తెలు గుదేశం పార్టీలో బ్రాహ్మణులకు ఎటువంటి న్యాయం జరగదనే ఉద్దే శంతో ఎన్నికలకు చివరలో తాను వైసీపీలో చేరానన్నారు. బ్రాహ్మణుల పట్ల విశ్వాసం కలిగిన జగన్మోహన్ రెడ్డి వెంట రాష్ట్రంలోని బ్రాహ్మణులు నడవాలన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే బ్రాహ్మణ కార్పొరేషన్‌కు నిధులు కేటాయింపు చేసి బ్రాహ్మణు లను ఆర్థికంగా ఆదుకుంటామని ప్రకటించిన ముఖ్యమంత్రి ఈరోజు వరకు బ్రాహ్మణ కార్పొరేషన్‌కు కమిటీని సైతం నియామకం చేయకపో వడం బ్రాహ్మణులకు అన్యాయం చేసినట్లు కాదా అని ప్రశ్నించారు. బ్రాహ్మణుల పట్ల వివక్ష చూపుతున్న తెలుగుదేశం పార్టీని బ్రాహ్మణులం దరూ విడనాడాలన్నారు. ఎంతోమంది రాష్ట్రంలోని బ్రాహ్మణులు బ్రాహ్మణ సంఘాల నాయకులు ఎన్నో ఎన్నెన్నో ఆశలతో ఆశయాలతో చంద్రబాబు నాయుడు కు మద్దతు పలికారని అయితే వారి ఆశల ను ముఖ్యమంత్రి అడియాసలు చేశారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటికైనా తాను ఇచ్చిన మాట మేరకు టీటీడీ బోర్డులో తెలుగుదేశం పార్టీ తరఫున ఒక బ్రాహ్మణుడికైనా స్థానం కల్పించాలని కోరారు.

# సగిలేరుకు బ్రహ్మ సాగర్ నీళ్లు విడుదల చేయాలి



పోరుమామిళ్ల రూరల్, మేజర్‌న్యూస్ : కడపజిల్లా నూతన కలెక్టర్‌గా భాద్యతలు చేపట్టిన చెరుకూరి శ్రీధర్ ను పోరుమామిళ్ల, కలసపాడు,కాశినాయన,బి.కోడూరు మండళాలకు చెందిన తెలుగు దేశం పార్టీ కీలక నేతలు ఓ.రామచంద్రారెడ్డి, రంతు, రమణారెడ్డి, రామమోహన్ రెడ్డిలు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, తెలుగు దేశం పార్టీ సమన్వయకర్త ఇంచార్జి రితీష్ రెడ్డి,కూటమి అభ్యర్థి బొజ్జా రోశన్న ల తెలుగు గంగ చీఫ్ ఇంజినీర్ శ్రీనివాసులు రెడ్డి, ఎస్.ఇ వెంక ట్రామయ్యలు బ్రహ్మసాగర్ నుండి సగిలేరు ప్రాజెక్టుకు,అక్కడ నుండి బి.కోడూరు మండలం లోని చెరువు లను నింపుతూ బద్వేలు చెరువు కు నీటిని విడుదలకు ఆదేశాలు ఇవ్వమని కోరిన తక్షణమే 200 క్యూసెక్కుల నీటిని విడుదల కు మొట్ట మొదటి ఆదేశాలు ఇచ్చారు. దీంతో చెరువులకు నీటిని విడుదల చేయడం జరిగిందని బి.కోడూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఓ.రామచంద్రారెడ్డి తెలిపా రు.ఈ సందర్భంగా వారు కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# వర్షపాత నమోదుకు సచివాలయ పరిధిని యూనిట్ గా తీసుకోవాలి

## పసల్ బీమా ప్రీమియంను ప్రభుత్వమే తక్షణమే చెల్లించాలి
## రబీ సీజన్ మొదలవుతున్నా అన్నదాత సుఖీభవ ఎక్కడ?లి
## వైయస్సార్ జిల్లాలో కరువు మండలాలను ప్రకటించి రైతాంగాన్ని ఆదుకోవాలి
## వైఎస్ఆర్ సీపీ నేత, ఏపీఎస్ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం డిమాండ్



ఖాజీపేట, మేజర్‌న్యూస్: నమోదైన వర్షపాతం నెలవారీగా భూమి లోపల ఉన్న నీటి లభ్యత ఆధారంగా, మండలాన్ని యూనిట్ గా పరిగణలోకి తీసుకొని కరువు మండలాలను ప్రకటిస్తుండడంతో రైతాంగానికి తీవ్ర అన్యాయం జరుగుతోందని, అలాకాకుండా వర్షపాతం నమోదుకు సచివాలయ పరిధిని యూనిట్‌గా తీసుకోవాలని వైఎస్ఆర్ సీపీ నేత, ఏపీఎస్ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకటసుబ్బారెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఖాజీపేట మండలం, దుంపలగట్టు గ్రామంలోని అయన స్వగృహంలో బుధవారం రెడ్యం విలేకరులతో మాట్లాడుతూ.. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో మాత్రమే వర్షపాత నమోదు కేంద్రం ( రెయిన్ గేజ్ ) ఉంటుందన్నారు. మండల పరిధి భౌగోళికంగా 40, 50 కిలోమీటర్ల విస్తరించి ఉన్నందున మండల పరిధిలో చాలాచోట్ల వర్షం పడకపోయినా కేవలం మండల కేంద్రంలో వర్షం పడితే ఆ లెక్కలను పరిగణలోకి తీసుకోవడంతో రైతాంగానికి తీరని అన్యాయం జరుగుతోందన్నారు. అలా కాకుండా గ్రామ సచివాలయాన్ని యూనిట్ గా తీసుకుంటే వాస్తవాలు ప్రతిబింబిస్తాయని తద్వారా రైతంగానికి మేలు జరుగుతుందని ఆయన సూచించారు. వైఎస్ఆర్ జిల్లాలోని కలసపాడు, కాశినాయన, పోరుమామిళ్ల,లింగాల చక్రాయపేట, సింహాద్రిపురం, తొండూరు తదితర మండలాలు ఎప్పుడూ తక్కువ వర్షపాతం నమోదు అవుతున్నప్పటికీ జిల్లాలో ఏ ఒక్క మండలాన్ని కరువు మండలంగా ప్రకటించకపోవడంతో రైతాంగం తీవ్ర ఇబ్బందులకు అన్యాయానికి గురవుతుందని ఆవేదన వ్యక్తపరిచారు. ప్రధాని ఫసల్ బీమా యోజన ప్రీమియంను గతంలో వైయస్ జగన్ ప్రభుత్వం రైతాంగం పక్షాన చెల్లించిందని కానీ కూటమి ప్రభుత్వం ఖరీఫ్ లో చెల్లించలేదని రబీలో రైతాంగమే చెల్లించాలని ఆదేశించడం రైతాంగాన్ని వంచించడమే అని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైయస్ జగన్ ప్రభుత్వంలో రైతు భరోసా కింద పెట్టుబడి సాయంగా జూన్ జూలై నెలలో 13, 500 చెల్లించే వారన్నారు. కానీ కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ కింద 20,000 ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చి ఇంతవరకు అంటే రబీ సీజన్ మొదలైనా ఆ ఊసే లేదని ఆవేదన వ్యక్త పరుస్తూ.. తక్షణం పెట్టుబడి సాయం అందించాలని రెడ్యం డిమాండ్ చేశారు.

# వ్యక్తిత్వ వికాస శిక్షణ యువత భవిత బాధ్యత అనే అంశాలపై విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : వ్యక్తిత్వ వికాస శిక్షణ యువత భవిత బాధ్యత అనే అంశాలపై నాగర్ కర్నూల్ నందు ఐక్య సమాజ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా పులివెందుల. స్టూడెంట్ ప్రొటెక్షన్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షులు ఎక్స్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ పైడిపల్లి కిషోర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా నాగర్ కర్నూల్ నందు ఐక్య సమాజ సంస్థ ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాస శిక్షణ యువత భవిత బాధ్యత అనే అంశాలపై నాగర్ కర్నూల్ లోని ఇంటర్మీడియట్ విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించడం అనేది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కర్ణాటక రిటైర్డ్ డీజీపీ పుట్టపాగ రవీంద్రనాథ్ ఐపీఎస్ పాల్గొనడం అయినది ముఖ్య అతిథికి స్టూడెంట్ ప్రొటెక్షన్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షులు ఎక్స్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ పైడిపల్లి కిషోర్ పుష్పగుచ్ఛాని ఇవ్వడమైనది అనంతరం బహుజన టైమ్స్ మేనేజింగ్ డైరెక్టర్ దుర్గాప్రసాద్, రమేష్, తదితరులు పాల్గొన్నారు

# పుట్లంపల్లి మీరాపురం గ్రామాలలో పొలం పిలుస్తోంది

## మండలవ్యవసాయ అధికారి ఎం. సరస్వతి



కమలాపురం, మేజర్‌న్యూస్: పొలం పిలుస్తుంది కార్యక్రమంలో పుట్టం పల్లె, మీరాపురం, గ్రామాలలో వరి, మినుము పంటలను మండల వ్యవసాయ అధికారి ఎం .సరస్వతి పరిశీలించడం జరిగినది చిరుపొట్ట దశలో వరి పొలాన్నిసందర్శించినప్పుడు ఆకుముడుత పురుగును గమనించడం జరిగింది. ఆకులను నిటారుగా ముడత చేసుకుని పత్ర హరితాన్నిగోకి తినడం వలన ఆకుల మీద తెల్లని చారలు ఏర్పడి కిరణజన్య సంయోగ క్రియకు ఆటంకం కలుగజేస్తుంది. ఆకు ముడత గమనించినప్పుడు తాడును పట్టుకొని ఇటు అటుగా రెండు మూడు సార్లు లాగడం వలన ఆకు ముడతలోని గొంగళి పురుగులు నీళ్లలో పడిపోయి చనిపోతాయి. ఎసిఫేట్ 300 గ్రాములు లేదా కార్టాప్ హైడ్రో క్లోరైడ్ 400 గ్రాములు లేదా క్లోరాంత నిలిప్రోల్ 60 మి.లీ మందును 200 లీటర్ల నీటి ద్రావణంలో కలుపుకుని ఒక ఎకరా పంటకు పిచికారి చేసుకోవాలని తెలిపారు. రభి సాగు కు అనువైన వరి రకాలను ఎంపిక చేసుకోవాలని తెలియజేశారు. నవంబర్ 15 నుండి డిసెంబర్ 15 వరకు వరి నాట్లను వేసుకోవడానికి అనుకూలమని, 21 నుంచి 25 రోజుల వరి నారు ప్రధాన పొలంలో నాటినట్లయితే పిలకలు బాగా వస్తాయని, తగిన ఎరువుల యాజమాన్య పద్ధతులను, సస్యరక్షణ చర్యలను పాటించినట్లయితే మంచి దిగుబడిని సాధించ వచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు ఏవి నరసింహారెడ్డి , గ్రామ వ్యవసాయ సహాయకులు దస్తగిరి,శివరంజని, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# రైతులకు పొలం పిలుస్తోంది కార్యక్రమం

## మండల వ్యవసాయ అధికారి జాఫర్ షరీఫ్




కలసపాడు, మేజర్‌న్యూస్: కలసపాడు మండలం లోని ఎగువ తంబల్లపల్లె ,దిగువపల్లె గ్రామాలలో బుధవారం వ్యవసాయ శాఖ అధికారులు పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా కలసపాడు మండల వ్యవసాయ అధికారి ఎస్ జాకీర్ షరీఫ్ మాట్లాడుతూ రైతులందరూ మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు యాజమాన్యం గురించి వివరించారు,మొక్కజొన్న విత్తిన తొలి దశ లో వేపనూనె (1500 పీ పీ ఎం) 5 మి. లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయడం వలన తల్లి పురుగు గుడ్లు పెట్టకుండా నివారించ వచ్చుని తెలిపారు.పురుగు చివరి దశలలో అనగా పెద్దగా ఉన్నప్పుడు విషపు ఎరలు తయారు చేసి సుడులలో వేసుకో వలెను,విషపు ఎరలు తయారి చేయుటకు 10 కిలోల తవుడు, 2 కిలోల బెల్లం 2-3 లీటరు నీటిలో 24 గంటలు పులియబెట్టిన అందులో 100 గ్రాములు థయోడికార్బ్ అనే మందును కలిపి ఉండలుగా చేసి మొక్కజొన్న సుడులలో వేయ వలెనని వివరించారు.ఈ కార్యక్రమంలోగ్రామవ్యవసాయ సహాయకులు మునికుమారి మరియు ఐ.సి.ఆర్. పి. లక్ష్మి పాల్గొనడం జరిగింది.

# ప్రభుత్వమహిళా కళాశాలలో క్లైమేట్ చేంజ్ పైన అవగాహన సదస్సు

## ప్రిన్సిపల్ వి.సలీం భాష



కడప మేజర్ న్యూస్ : ఎస్ కే ఆర్ అండ్ ఎస్ కే ఆర్ ప్రభుత్వ మహిళ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థినులకు డిపార్ట్మెంట్ ఆఫ్ బోటని ఆధ్వర్యంలో వాతావరణ మార్పు (క్లైమేట్ చేంజ్ పైన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి సలీంభాష అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమా నికి డాక్టర్ పి . రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని అతిథి ఉపన్యాసం ఇవ్వడం జరిగింది మొదటగా ఈ కార్యక్రమంలో డాక్టర్ వి.సలీం భాష ప్రిన్సిపాల్ మాట్లాడుతూ వాతావరణ మార్పుల వల్ల అనేక ప్రాంతాలలో విధ్వంసక తుఫానులు అధిక ఉష్ణోగ్రతలు పెరిగేకొద్దీ, మరింత తేమ ఆవిరైపోతుందని ఇది తీవ్ర వర్షపాతం మరియు వరదలను తీవ్రతరం చేస్తుందనీ ఇది మరింత విధ్వంసక తుఫానులకు కారణమవుతుందని మరియు ఉష్ణమండల తుఫానుల ఫ్రీక్వెన్సీ మరియు పరిధి కూడా వేడెక్కుతున్న సముద్రం ద్వారా ప్రభావితమవుతుందని తెలిపారు. తుఫానులు, మరియు టైఫూన్లు సముద్ర ఉపరితలం వద్ద వెచ్చని నీటిని గ్రహిస్తాయి. ఇటువంటి తుఫానులు తరచుగా గృహాలు మరియు సంఘాలను నాశనం చేస్తాయి, మరణాలు, భారీ ఆర్థిక నష్టాలను కలిగిస్తాయనీ తెలియజేశారు. అనంతరం బోటనీ హెడ్ డాక్టర్ పి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో వాతావరణ మార్పుల వల్ల కేవలం రెండు రుతువులు మాత్రమే ఉన్నాయని అవి వేసవికాలం మరియు తీవ్ర వేసవి కాలం మాత్రమే ఉన్నాయని మిగిలిన చలికాలం వర్షాకాలం వంటివి కనిపించడం లేదని తెలిపారు అంతే కాకుండా వాతావరణ మార్పు భూమిపై మరియు సముద్రంలోనీ జాతుల మనుగడకు ప్రమాదాన్ని కలిగిస్తుందనీ తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ వి రమేష్ తన అతిథి ఉపన్యాసంలో విద్యార్థినులకు శీతోష్ణస్థితి మార్పుల వల్ల ఉష్ణోగ్రతలు తీవ్రతరం కావడంతో, ప్రపంచం నమోదైన మానవ చరిత్రలో మరే ఇతర నమోదైన నష్టం కంటే 1,000 రెట్లు అధికంగా జాతులను కోల్పోతోంది. రాబోయే కొన్ని దశాబ్దాల్లో ఒక మిలియన్ జాతులు అంతరించిపోయే ప్రమాదం ఉంది. అటవీ మంటలు, విపరీత వాతావరణం మరియు హానికర తెగుళ, వ్యాధులు కలుగుచున్నాయనీ, మంచు కొండలు కరిగిపోవడం వల్ల సముద్ర మట్టాలు పెరుగుతాయనీ, శిలాజ ఇంధనాలు - బొగ్గు, చమురు మరియు వాయువు - ప్రపంచ వాతావరణ మార్పులకు అతిపెద్ద సహకారి, ప్రపంచ గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలలో 75 శాతానికి పైగా మరియు మొత్తం కార్బన్ డయాక్సైడ్ ఉద్గారాలలో దాదాపు 90 శాతం వాటా కలిగి ఉన్నాయన్నారు. కార్యక్రమంలో బోటనీ డిపార్ట్మెంట్‌కు చెందిన లెక్చలర్లు నాగరత్నమ్మ, అనురాధ ఆర్టికల్చర్ లెక్చరర్ శాలెం తదితరులు పాల్గొన్నారు

# కూటమి ప్రభుత్వం కూతల ప్రభుత్వం

## డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



వేంపల్లె మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం కూతల, బాదుడు ప్రభుత్వంగా తయారైందని కాంగ్రెస్ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి ధ్వజమెత్తారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ శాంతిభద్రతల పరిస్థితి పూర్తిగా క్షీణించిందని, దీనికి సాక్షాత్తు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆ మాట అన్నారన్నారు. మహిళలు, చిన్నారుల మీద హత్య, అత్యాచారాలు నిత్యకృత్యం అయ్యాయని తెలిపారు. పంచాయతీల్లో పారిశుధ్యం పడకేసిందని, డ్రైనేజీ నీరు రోడ్లపై ప్రవహిస్తోందని, గ్రీన్ అంబాసిడర్ ల ఉనికే లేదన్నారు. సంపద కేంద్రాలు దరిద్ర కేంద్రాలుగా దర్శనమిస్తున్నాయని మండిపడ్డారు. మలేరియా, డెంగ్యూ, డయేరియా వ్యాధులతో రాష్ట్రం అనారోగ్యంగా మారిందన్నారు. రాష్ట్రంలో దాదాపు అన్ని శాఖల పరిస్థితి అధ్వానంగా ఉన్నాయన్నారు. కరెంటు ఛార్జీలు బాదుడే బాదుడు..ఉచిత బస్సు ప్రయాణం హామీ ఊసే లేదన్నారు. నిరుద్యోగ భృతి అతిగతి లేదని, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ అడ్రస్ లేవన్నారు. ఇంటింటా సౌభాగ్యం వెల్లి విరియాలంటే కాంగ్రెస్ తోనే సాధ్యమన్నారు.